VISALANDHRA VIJAYAWADA PHONE No. 376

701596

విశాలాంధ్ర

* * * 4 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం. A-203

'విశాలాంధ్ర'
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక మాసం	2 40	2 60

విజయవాడ] 16-12-1963 * సోమవారం [సంపుటి 13 సంచిక 259

కార్మికుల కోర్కెలకై జనవరి నుండి దేశవ్యాపిత ఉద్యమం

బొంబాయిలో సమావేశమైన 15 వందల కార్మిక ప్రతినిధుల నిర్ణయం

జనవరి 12 న కోర్కెల దినోత్సవం; తదుపరి అవసరమయితే సమ్మె, హర్తాళ్ కార్యక్రమం

బొంబాయి డిసెంబరు 14

ఆహారధాన్యాల ధరలను, అధికపన్నులను తగ్గించాలనీ వేతనాలు కరువుభత్యం, బోనసులు పెంచాలనీ బ్యాంకులు నూనె పంచదార పరిశ్రమలను జాతీయం చేయాలనీ కోరుతూ వచ్చే జనవరి నుండి దేశ వ్యాపిత ఆందోళనోద్యమం సాగించడానికి అఖిల భారత ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంక్రింద 1500 మంది కార్మిక ప్రతినిధులతో యిక్కడ జరుగుతున్న ప్రత్యేక మహాసభలో నిర్ణయించారు

జనవరి 12 వ తేదీని దేశవ్యాపితంగా కోర్కెల దినోత్సవం జరపాలనీ ఈ మహాసభ యేకగ్రీవంగా ఆమోదించిన తీర్మానంలో ఉంది ఈ కోర్కెలను ప్రభుత్వం మూ అదికాయలూ మన్నించకపోయినట్లయితే దేశవ్యాపంగా సరసనసమ్మెలూ హర్తాళ్లు జరపాలనికూడా ఈ మహాసభ నిర్ణయించింది.

ఈ తీర్మానంతోపాటే ఎదకొండు అంశాలతో కనీస అవసరాల కోర్కెల పత్రాన్ని ఒకదాన్ని రూపొందించాడు

ఈ కనీస కోర్కెల పత్రంలో ఇతర కోర్కెలతో పాటు జీవన వ్యయ సూచికి అనుగుణంగా కరువు భత్యాన్ని పెంచాలనీ బోనస్ కమిషన్ రద్దుకను ఈ సంవత్సరాంతంలోగానే ప్రకటించాలనీ, కార్మికులకు గ్యారంటీ యిచ్చిన కనీస బోనసు ప్రాథమిక సూత్రాలను లాభనష్టాలతో నిమిత్తం లేకుండా వెంటనే అమలు జరపాలనీ ప్రభుత్వ రంగంలో బోనస వ్యాపారాన్ని ప్రారంభించాలనీ వ్యవసాయ ఉత్పత్తుల నిమయంతో పాటు ఇతర కనీస వేతనాలను నిర్ణయించాలనీ నిత్యావసర వస్తువులను సరసమైన రేటుకు అందించాలనీ కోరారు.

జీవితావసర వస్తువులు ఆహారధాన్యాలలో ఇరవై ఆయిదు శాతం ధరలు తగ్గించాలని ప్రస్తుతం ప్రయివేటు ప్రభుత్వ రంగాలలోని కార్మికులకు యిస్తున్న వేతనం 'మీద 25 శాతం వేతనాలను హెచ్చించాలని ఈ కోర్కెల పత్రంలో కోరారు

దేశ ఆర్థికాభివృద్ధికి అవరోధంగా తయారైన ప్రయివేటు రంగాలను జాతీయం చేసేందుకు మొదటి చర్యగా బ్యాంకులను ఎగుమతి దిగుమతి వ్యాపారాన్ని నూనె, చక్కెర పరిశ్రమలను జాతీయంచేసి వాటిపై ప్రజాస్వామిక కంట్రోలును నెలకొల్పాలనికూడ మాచించాడు

శుక్రవారంనాడు ఇక్కడ జరిగిన అఖిల భారత కరువుభత్యం బోనస్ మహాసభను ప్రారంభిస్తూ శ్రీ యస్ ఎ డాంగే రానున్న పోరాటాన్ని గురించి యిలా అన్నారు:

కార్మికవర్గం వాస్తవిక విషయాలను గుర్తెరిగిన వరం, మన రాజ్యాంగం మన సంప్రదాయం అంగీకరించే శాంతియుతమైన పద్ధతుల్లోనే అది తన పోరాటాన్ని సాగించుతుంది

సెప్టెంబరులో జరిగిన మహావిజ్ఞాపన యాత్ర మూలంగా బూర్జువావర్గం మన కోర్కెలలో కొంతభాగం అంగీకరించవలసి వచ్చింది

అప్పటినుండి సంక్షోభంయింకా తీవ్రతరమైంది

పాలకవర్గం తన స్వంత మార్గంలో ఎంతోదాన్ని పరిష్కరించాలని చూస్తున్నది వారు పెట్టబడిదారీ ఆర్థికవిధానాన్ని ప్రోత్సహించుతున్నారు సంపద ఒకచోట పోగుపడుతున్నా కార్మికవర్గం వాటా పెరగటంలేదు

కార్మికుల మధ్యతరగతి రైతులకు రావలసిన వాటా తగ్గిపోతున్నది ఇటీవల జరుగుతున్న సమ్మెలలోనూ, అకస్మాత్తు ప్రదర్శనలలోనూ వారి అసంతృప్తి వెల్లడవుతోంది.

సోషలిజాన్ని తాము నిర్మించే వరకూ వేచి ఉండవలసిందింటూ చెప్పి పాలకవర్గ పార్టీ అసలు సమస్యలను గందరగోళ పరుస్తోంది ఇప్పుడున్న ప్రధాన సమస్య సోషలిజం నిర్వచనం విషయం కాదు. సంపదంతా కొద్దిమంది చేతుల్లో కేంద్రీకరణ కావడమే ముఖ్యంగా ఆందోళన పడవలసిన విషయం

కొద్దిమంది చేతుల్లో సంపద కేంద్రీకరించబడటానికి పాలకవర్గం తోడ్పడుతున్నది సంపదను వికేంద్రీకరించడమే నేడున్న పరిష్కార మార్గం కష్టజీవుల వేతనాలు పెరగాలి ధరలు పెరుగుతున్నాయని అందరూ వొప్పుకొంటారు కానిదానిని అరికట్టడానికి ఏమీ చేయడంలేదు

బోనస్ నిరాకరణకు కార్మికుల నిర్ణయం

గిర్నీ కాంగార్ యూనియన్ నాయకులు శ్రీ పాట్కర్ ప్రకటన

బొంబాయి డిసెంబరు 15

డిసెంబరు 21 వ తేదీన చెల్లించనున్న బోనస్‌ను నిరాకరించడానికి 18 స్థానిక మిల్లుల్లోని వేళ కార్మికులు నిర్ణయించారని గిర్నీ కాంగార్ యూనియన్ నాయకులు శ్రీ యస్ జి పాట్కర్ నిన్న యిక్కడ ప్రకటించారు

కార్మికులు తమ నివ్వత్తు కార్యక్రమాన్ని ఈ రోజు (15 వ తేదీ) జరిగే సభలో నిర్ణయించుకోగలరని కూడా ఆయన తెలియజేశారు

కొన్ని మిల్లుల యజమానులు కార్మికుల నుండి సత్ప్రవర్తన పూచీ కత్తులను దిహాండు చేస్తూ నోటీసులు ప్రకటించినట్లు తమ దృష్టికి వచ్చిందనీ కార్మికులను కవ్వించే యిలాంటి చర్యలను యజమానులు మానుకోవాలని ఆయన హెచ్చరించారు

(బోనస్ సమస్యపై శుక్రవారంనాడు వేళ కార్మికులు ఒకరోజు నిరసనసమ్మె జరిపారు మరునటిరోజు వారంతా తిరిగి పనుల్లోకి వెళ్లాలని నిశ్చయమైంది అయినా అదేరోజు పాయంత్రం కార్మికులపై పోలీసు కాల్పులు లాఠీచార్జి వందకు పైగా అరెస్టులు జరగడంలో పరిస్థితి విషమించింది. శనివారం నాటికూడా సమ్మెకొనసాగింది)

అధికారుల అంచనాల ప్రకారం బొంబాయి నగరమంతటా నిన్న 14 మిల్లులు మూతపడి వున్నాయి దీనిలో పనిచేసే కార్మికుల సంఖ్య 30 వేల వరకు ఎంటుంది.

శుక్రవారం సాయంత్రం కొన్నిటికు గురై ఆసుపత్రిలో చేర్చబడిన కార్మికుని పరిస్థితి యింకా ప్రమాదకరంగానే వుంది. అతను స్పృహలేని స్థితిలో వున్నాడ

శుక్రవారంనాటి ఎంచనలు ఆశించని విధంగా సంతరించాయని బొంబాయి పోలీసు కమిషనర్ పత్రికలవారితో అన్నారు

రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ నరేంద్రతిద్కే నిన్న కార్మికసంఘాల ప్రతినిధులను యజమానుల ప్రతినిధులను కలుకొని సంభాషించారు కనీసం 14 మిల్లులలోనైనా సోమవారం నుండి తిరిగి పని ప్రారంభం కాగలదని ఆయన ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

లాకౌట్ ప్రకటించిన మిల్లులను తిరిగి తెరిచేటందుకు వాటి యజమానులను ఒప్పించ ప్రయత్నిస్తామని మిల్ ఓవర్స్ ఎసోసియేషన్ ప్రతినిధులు తనకు హామీ యిచ్చారని ఆయన అన్నారు.

తమ ఆస్తుల తమ ఉద్యోగుల భద్రత కోసమే వారీ విధంగా లాకౌట్‌లు ప్రకటించినట్లు యజమానుల ప్రతినిధులు తనకు చెప్పారని మంత్రి అన్నారు.

తనను చూడవచ్చిన గిర్నీకాంగార్ యూనియన్ కార్యదర్శి శాసనసభ్యులు శ్రీ పాట్కర్ ప్రతినిధివర్గానికి కార్మికులను తిరిగి పనుల్లోకి వెళ్ళవలసిందిగానూ ప్రశాంత పరిస్థితి నెలకొల్పవలసిందిగానూ తాను సలహాయిచ్చినట్లు మంత్రి చెప్పారు

కార్మికులు అసలు కోర్కెను ప్రస్తావించి బోనస్ కమిషన్ విషేధిక వెల్లడయ్యేంత వరకు వారు ఓనిక పట్టాలనీ అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే, ముమ్మందు ఆ విషయాన్ని తిరిగి పరిశీలించ వచ్చునీ ఆయన సలహాయిచ్చారు.

అమెరికా సప్తమ నౌకాదళం

అమెరికా పత్రిక వ్యాఖ్య

వాషింగ్టన్ డిసెంబరు 13

పాకిస్తాన్ ప్రభుత్వం చైనా నాయకులను తమదేశానికి ఆహ్వానించడంవల్ల తన అసంతృప్తిని వెల్లడించే దృష్టితోనే అమెరికా తన సప్తమ నౌకాదళం కార్యకలాపాలను హిందూమహాసముద్రంలోకి విస్తరింపజేస్తున్నదని అమెరికా పత్రిక బాల్టిమోర్‌సన్ విలేకరి తెలుపుతున్నాడు

పశ్చిమ పసిఫిక్ సముద్రంలో యిప్పటి వరకూ వుంటున్న అమెరికా సప్తమనౌకాదళం ఇక తన కార్యకలాపాలను హిందూమహాసముద్రంలోకి విస్తరింప జేయడానికి నిశ్చయించుకున్నదని ఢిల్లీనుండి వెలువడిన వార్తలపై వాషింగ్టన్‌లో ఎవరూ వ్యాఖ్య చేయటంలేదు

భారత ఉపఖండంలో తన కార్యకలాపాలకు పాకిస్తాన్‌తో తనకు శ్రేయాలు వుండవలసిన పని లేదని తెలపడానికే అమెరికా హిందూమహాసముద్రంలోకి తన నౌకాదళాన్ని పంపించదలచిందని బాల్టిమోర్‌సన్ వైట్‌హౌస్ విలేకరి తెలుపుతున్నారు

చైనా ప్రధాని చౌ-ఎన్-లైనూ, విదేశాంగ మంత్రి మార్షల్ చెన్-యీని పాకిస్తాన్ ఆహ్వానించడం దురదృష్టకరమైన విషయమని గతవారంలో అమెరికా విదేశాంగశాఖ అభిప్రాయం వెలిబుచ్చింది

అమెరికా సప్తమ నౌకాదళం హిందూమహాసముద్రంలో ప్రవేశించితే దానికి యుద్ధ విమానాలు దిగడానికి వీలుగావుండే ఒకనావ నాలుగు డిస్ట్రాయర్లు ఒక స్లీట్‌టాంకర్ వుండగలవని అధికారవర్గాలద్వారా తెలియవస్తోంది.

ఢిల్లీ - మద్రాసుల మధ్య కొత్త రైళ్లు

ఏప్రిల్ నుండి అదనంగా నడపాలని నిర్ణయం

న్యూఢిల్లీ డిసెంబరు 14

ఢిల్లీనుండి మద్రాసుకు వారానికి రెండు సార్లు ప్రయాణం చేసే ఒక రైలును వచ్చే సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తేదీనుండి ప్రవేశపెడుతున్నారు

ఈ విషయాన్ని రైల్వేల మంత్రి శ్రీ హెచ్ సి దాసప్ప జాతీయ రైల్వే వినియోగదారుల సలహా సమితిలో ప్రకటించారు ఈ సమితి సమావేశం రెండురోజులపాటు జరిగి, నేడు ముగిసింది

ఈ రైలులో దక్షిణాదినుండి వెళ్ళే ప్రయాణీకుల సౌకర్యంకోసం మొదటి తరగతి మూడో తరగతి స్లీపర్‌కోచీలు వుంటాయి

పాట్నా నుండి రాంచీకి ప్రయాణ సౌకర్యాలను ఎక్కువ చేయడానికి కూడా ఏప్రిల్ నుండి అదనపు రైళ్ళను నడుపుతారు

ఆఫ్రో-ఆసియా దేశాలకు ఐరాసలో ఇతోధిక ప్రాతినిధ్యం అవసరం

ఐరాస డిసెంబరు 14

భద్రతాసంఘ సభ్యత్వాన్ని 15 కూ, ఆర్థిక సాంఘిక సమితి సభ్యత్వాన్ని 27 కూ పెంచడానికి వీలుగా ఐక్యరాజ్యసమితి ప్రణాళికను సవరించాలంటూ 37 ఆఫ్రికా - ఆసియా దేశాలు సమైక్యంగా నేటి రాత్రి ఒక తీర్మానం ప్రతిపాదించాయి

ఐరాసకు చెందిన ప్రత్యేక రాజకీయ కమిటీ ఈ తీర్మానాన్ని శనివారంనాడు పరిశీలించ నున్నది

32 ఆఫ్రికా రాజ్యాలు భారతదేశం నేపాల్ సింహళం, పాకిస్తాన్ సైప్రస్‌లు కలసి ఈ తీర్మానాన్ని ప్రతిపాదించాయి అటుపిమ్మట మరికొన్ని ఆసియా రాజ్యాలు కూడా చేరే అవకాశాలు ఉంది.

పెరిగిన భద్రతాసంఘ సభ్యత్వాన్ని ఆర్థిక సాంఘిక సమితి సభ్యత్వాన్ని వివిధరాజ్యాల మధ్య ఎలా విభాగించవలసి ఉంటుందో కూడా ఈ తీర్మానంలో తెలియజేయబడింది

ఆఫ్రికా - ఆసియా రాజ్యాల ముసాయిదా ప్రతిపాదన ప్రకారం భద్రతా సంఘంలో శాశ్వత సభ్యత్వంలేని పది స్థానాలల్లో లాటిన్ అమెరికా, కరేబియన్ రాజ్యాలకు రెండుసీట్లు పశ్చిమ యూరప్ ఆస్ట్రేలియా కెనడా న్యూజీలాండు మొదలైన దేశాలకు రెండు సీట్లు ఆసియా దేశాలకు రెండు తూర్పు ఐరోపాకు ఒక సీటు వంతున విభాగించ బడ్డాయి

అలాగే ఆర్థిక సాంఘిక సమితి సభ్యత్వంలో పెరగే తొమ్మిది ఆసనపు స్థానాలలో ఆఫ్రికా-ఆసియా రాజ్యాలకు ఎనిమిది స్థానాలు కేటాయించాలని సూచించారు

ఆఫ్రికా-ఆసియా రాజ్యాలు నేటి రాత్రి సమావేశాలు హడావుడిగానూ దీర్ఘ కాలంపాటు సాగిన సంప్రతింపుల అనంతరం ఈ తీర్మానాలు ప్రతిపాదించడానికి, వాటిపై టాటింగ్ కోరడానికి నిర్ణయిస్తూ తీర్మానించాయి ఈ ప్రతిపాదనలను ఆఫ్రికా - ఆసియా రాజ్యాలు మాత్రమేకలిసి ప్రతిపాదించినా ఆఫ్రికా ఆసియా రాజ్యాలు యాభై నాలింటిలోనూ టర్కీ, మంగోలియాలు మినహా ఇతర రాజ్యాలన్నీ ఈ ప్రతిపాదనలను బలపరచగలమని చెప్పాయి

తీర్మానం ఆమోదానికి అవసరమైన మూడింట రెండువంతుల మెజారిటీ సర్వసభ్య సమావేశంలో లభిస్తుందో లేదో చూడవలసి వుంది ప్రత్యేక రాజకీయ కమిటీలో ఈ తీర్మానం ఒక వోటు మెజారిటీ ఆమోదం పొందడానికి వీలుంది

భద్రతాసంఘ సభ్యత్వాన్ని 13 కు పెంచడానికి మాత్రమైతేనే తాము సమర్థించగలమని ఈ సమస్య నంతటినీ వచ్చే సంవత్సరానికి వాయిదా వేయడమే మంచిదని తాము భావిస్తున్నామనీ అంతకుముందు పశ్చిమ యూరప్ దేశంవారు ప్రకటించారు

అలాగే ఆర్థిక సాంఘిక సమితి సభ్యత్వాన్ని 27 కు భద్రతాసంఘ సభ్యత్వాన్ని 13 కు మాత్రమే పెంచడానికి తాము అంగీకరించగలమని లాటిన్ అమెరికా రాజ్యాలు ప్రకటించాయి

సోమవారంనాడు కీన్యా శాంతిదూతలు ఐరాసలో సభ్యత్వం పొందడంతో ఆఫ్రికా-ఆసియారాజ్యాల సంఖ్య మరో రెండు పెరుగుతుంది

ఈలోపుగా చైనా చేసిన తాజా ప్రకటన దృష్ట్యా సోవియట్ ప్రతినిధి ఈ సమస్యపై తీసుకోవలసిన వైఖరిపై మాస్కోనుంచి కొత్త ఆదేశాలకోసం నిరీక్షిస్తున్నట్లు తెలుస్తోంది

ముందుగా చైనా సభ్యత్వం సమస్య తేల్చాలని స్పష్టీకరణ

పెకింగ్‌లో సుప్రతిష్ఠితమైవున్న నవచైనా ప్రభుత్వానికి ఐరాసలో ప్రవేశం లభించే వరకూ తాము భద్రతా సంఘాన్ని విస్తరించే ప్రతిపాదనను సమ్మతించజాలమని సమితిలో సోవియట్ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ నికోలాయ్ ఫెడరెంకో నిన్న యిక్కడ పునరుద్ఘాటించారు

భద్రతా సంఘంలో ఆసియా-ఆఫ్రికా దేశాలకు హెచ్చు ప్రాతినిధ్యం కల్పించే సమస్యనూ సమితిలోనికి తమ దేశ ప్రవేశం సమస్యనూ చైనా ప్రభుత్వాన్ని వేరుపరచి చూడటం సరికాదని ఆయన అన్నారు.

సోవియట్ ప్రతినిధివర్గ నాయకుడు తమ వైఖరిని తప్పుగా చిత్రిస్తున్నారని చైనా ప్రభుత్వం నిన్ననే ఒక ప్రకటన చేసింది

అయినా, తమ ప్రభుత్వం తమ పాతవైఖరిని మార్చుకోదలచలేదనీ, చైనా దేశానికి ఐరాసలో సభ్యత్వం యివ్వకుండా 11 మంది సభ్యులుండే భద్రతాసంఘాన్ని విస్తరించరాదనం న్యాయవిరుద్ధమనే భావిస్తున్నామని పెడరెంకో వివరించారు

ఆఫ్రికా ప్రభుత్వం ఎన్నటి తన ప్రకటనలో యీ రెండు సమస్యలకు పొత్తుచేదనీ భద్రతా సంఘాన్నీ ఐరాస ఆర్థిక సాంఘిక వ్యవహారాల సంస్థను (ఇదులో 18 రాజ్యాలకు సభ్యత్వం వుంది) విస్తరించి ఆసియా ఆఫ్రికా దేశాలకు హెచ్చుస్థానాలు కేటాయించాలని కోరింది

చైనా ప్రకటన మూలకంగా ఉత్పన్నమైన పరిస్థితిదృష్ట్యా తీసుకోవాల్సినచర్యలపైనూ వచ్చే సోవియట్ ప్రతినిధివర్గం మాస్కోనుండి సలహాకు ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది

చైనా ప్రభుత్వం చేసిన ప్రకటనలో యీ క్రింది సూచనలు ఉన్నాయి

దేశాల సభ్యత్వ సంఖ్యనుబట్టి ఐరాసను బట్టి ఆసియా ఆఫ్రికా దేశాలకు ఐరాస సంఘాలలో సగం సభ్యత్వం ఉండాలి ఐరాసనంఘాల్లో సభ్యత్వం విస్తృత పరచటం ద్వారా దీనినిసాధించటం మూలకంగా క్లిష్ట సమస్యలు ఎదుర్కొంటాయి. అందువలన ప్రస్తుతం ఉన్నసీట్లను పంపకం చేయటంద్వారా యిది సాధించవచ్చు. చైనా హక్కులను నిలబెట్టటం సభ్యత్వం ఎన్నుకత పరచటానికి ఐరాస ప్రణాళికకు సవరణలు పెట్టటం వేరువేరు సమస్యలు మినహాయించి రెండింటినీ కలగాపులగం చేయకూడదు చైనాను ఐరాసనుండి సంతకాలం ఐరాస ప్రణాళిక పునర్విర్ణయం విషయంలో మేము బాధ్యత వహించేము.

పెకింగ్ నుండి లాసాకు రైలుమార్గం

చైనా ప్రభుత్వ నిర్ణయం

కాఠ్మండూ డిసెంబరు 15

పెకింగ్ నుండి టిబెట్ రాజధాని లాసాకు రైలుమార్గాన్ని నిర్మించడానికి చైనా ప్రభుత్వం నిర్ణయించినదనినేపాల్ వార్తాసంస్థతెలుపుతోంది

శ్రీకాకుళం గిరిజన నాయకుల అరెస్టు

కలెక్టర్‌కు విజ్ఞప్తి సమర్పించడానికి వెళ్తుండగా పోలీసుల చర్య

పార్వతీపురం డిసెంబరు 15

పార్వతీపురం వచ్చిన శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌కు ఒకవినతిపత్రం సమర్పించడానికి వెళ్తుండగా దారిలోనే జిల్లా గిరిజనసంఘ నాయకులు శ్రీ వెంకటపు సత్యనారాయణ మొదలైనకల్లు గ్రామ కమ్యూనిస్టు నాయకులు శ్రీ గజపతి ఎందుదొర పత్తిక చెంచులు (సీనికంరపురం) మిమ్మల అప్పన్నదొర గుజ్జు వైవిధం ఉయక చక్రపాణి దొర, మొదలైన సమ్ములను నిన్న పోలీసులు అరెస్టు చేశారు

వీరు యీనెల 7వ తేదీన తమగ్రామాలలో భూస్వాములూ అటవీశాఖ అధికారులూ జరుపుతున్న అత్యాచారాలను వివరిస్తూ ఆర్ డి ఓతో ఉన్నతాధికారులచేత దర్యాప్తు జరిపించాలని కోరుతూ ఒకమెమొరాండం ఇచ్చారు ఈమెమొరాండం ప్రతిని జిల్లా కలెక్టరుకు సమర్పించే ఉండుకు వెళ్తుండగా వారిని అరెస్టుచేశారు

గిరిజన నాయకుల ఈ అరెస్టుపట్ల స్థానిక ప్రజలు చాలా తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు పోలీసులు బహిరంగంగానే భూస్వాముల పక్షం వహిస్తున్నట్లు కన్పిస్తున్నది.

ఇంతవరకు 40 మంది గిరిజన కార్యకర్తలను ప్రజలను పోలీసులు అరెస్టు చేశారు.

భారత్‌లో కాశ్మీర్ విలీనీకరణకు పాక్ అసమ్మతి

కరాచీ డిసెంబరు 14

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేయాలనే ప్రతిపాదనకు పాకిస్తాన్ ప్రభుత్వం భారత దేశానికి నేడు తన అసమ్మతి తెలియ జేసింది

ఈ అసమ్మతి పత్రాన్ని పాకిస్తాన్ విదేశాంగ శాఖ నేడు భారతహైకమిషనర్‌కు అందజేసింది

భారత హోంశాఖ మంత్రి శ్రీ గుల్జారిలాల్ నందా నవంబరు 27 వ తేదీన లోక్ సభలో విలీన ప్రతిపాదన పూర్తి వివరాల పై చేసిన ప్రకటనాధారంగా యీ అసమ్మతి తెలియజేసినట్లు పత్రంలో ఉందని అధికార వర్గాలద్వారా తెలిసింది

బొకారో నిర్వహణకు వేరే కార్పొరేషన్

సూచన ప్రాయంగా శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

హైదరాబాద్ డిసెంబరు 14

బొకారోలోనిర్మించబడోయేఉక్కుకర్మాగారం కోసం ఒక ప్రత్యేక కార్పొరేషన్‌ను నెలకొల్పవచ్చునని ఉక్కు గనులు, భారీ ఇంజనీరింగు శాఖా మంత్రి శ్రీ పి సుబ్రహ్మణ్యం నేడిక్కడ సూచన ప్రాయంగా చెప్పారు

పబ్లిక్ రంగంపై ఇక్కడ జరిగిన విద్యుత్ గోష్ఠిని ఆయన ప్రారంభిస్తూ, పబ్లిక్‌రంగంలో గుత్త విధానం గురించి ప్రస్తావించారు.

క్రమేణా వికేంద్రీకరణజరగటంలో పబ్లిక్ రంగంలో కూడా కేంద్రీకృత గుత్త విధానాన్ని తొలగించి వేయవలసి వుంటుందన్నాడు

బొకారో కర్మాగారం వేరే కార్పొరేషన్ క్రింద వుండాలనే ప్రాతిపదికపై తాను ఆలోచిస్తున్నానని ఈ సందర్భంలో ఆయన చెప్పారు.

"స్వాధీనత" పత్రిక ఎడిటర్ విడుదల

బెంగాల్‌లో మరో 16 మంది డిటెన్యూలుకూడా

కలకత్తా డిసెంబరు 14

బెంగాల్‌లో మరో 17 మంది కమ్యూనిస్టు డిటెన్యూలను మొన్నటిరోజున విడుదలచేశారు విడుదలైన వారిలో బెంగాలీ పార్టీ పత్రిక స్వాధీనత సంపాదకుడు శ్రీ సరోజ్ ముఖర్జీ యిద్దరు శాసన సభ్యులూ వున్నారు.

రాష్ట్రంలోని వివిధ జైళ్ళలో యింకా 33 గురు డిటెన్యూలున్నారు

అవినీతి నిర్మూలన పథకంపై ఢిల్లీలో సమాలోచన

బెంగుళూరు డిసెంబర్ 15

పరిపాలనలో అవినీతి అక్రమాల నివారణకు కేంద్రంలో ఒక సమగ్ర పథకం రూపొందించే సందర్భంగా యీ నెల 20 వ తేదీన కేంద్ర హోం మంత్రి శ్రీ నందాతో సంతాపించే ఉండుకు తాను ఢిల్లీ వెళ్ళనున్నట్లు మైసూరు ముఖ్యమంత్రి నిన్న రాష్ట్ర శాసన సభలో చెప్పారు

అమెరికాలో ఆనకట్ట బద్దలై వరద

లాస్ ఎంజిల్స్‌లో కొంత ప్రాంతం మునక

లాస్‌ఎంజిల్స్ డిసెంబరు 15

స్థానికంగావున్న ఒక పెద్ద ఆనకట్టకూలిన ఫలితంగా ఆవరద తాకిడికి గురైన పెద్ద పెద్ద భవనాలున్న లాస్‌ఎంజిల్స్‌లోని ఒక నగరవీధి నిన్న పూర్తిగాకొట్టుకు పోయింది

నిన్న మధ్యాహ్నం నుండే యీ ఆనకట్టలో చిన్నపాటి కొన్ని రంధ్రాలు యేర్పడి నీరు వెళ్ళడటం స్థానిక ప్రజలు గమనించారు

పోలీసులు హడావుడిగా ప్రజలను ప్రమాద ప్రాంతం నుండి ఖాళీచేయడం ప్రారంభించారు ఇంజనీర్లు కట్ట మరామత్తులకు యేర్పాట్లు చేస్తుండగానే యీ ప్రమాదం జరిగిపోయింది

ఈ వరద తాకిడికి గురైన ప్రాంతంలో మొత్తం 6 వేలకుపైగా జనాభా నివసిస్తున్నది అయితే యింతవరకు జననష్టం గురించిన అంచనాయేదీ వెల్లడికాలేదు

లంచగొండులైన 330 మంది ఆఫీసర్లకు శిక్ష

పాట్నా, డిసెంబరు 14

బీహార్‌లో లంచగొండి నేరాలకుగాను 1958-1962 సంవత్సరాల మధ్య మొత్తం మీద 330 మంది ఆఫీసర్లు శిక్షింపబడ్డారు వీరిలో 110 మంది గజటెడ్ ఆఫీసర్లు వున్నారు

ఈ విషయం నేడిక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది

బీహార్ రాష్ట్రప్రభుత్వం ఒక అనధికార సభ్యుని అధ్యక్షతన అవినీతినిర్మూలనకుకమిటీ నొకదానిని ఏర్పాటుచేయాలని నిర్ణయించింది

పారిస్ డిసెంబరు 14

ఉత్తర అమెరికాతో సన్నిహిత సహకారం ఏర్పరచుకొని అట్లాంటిక్ భాగస్వామ్యాన్ని నెలకొల్పుకోవాలని 'పశ్చిమ యూరప్‌దేశాల కౌన్సిల్' మంత్రిమండలి నేడు నిర్ణయించింది. ఈ మండలి సమావేశం రెండు రోజులు జరిగింది.

హంగెరీ-అమెరికాల మధ్య సమస్యలు

సంభాషణలకు సిద్ధమని హంగెరీ ప్రతిపాదన

వాషింగ్టన్ డిసెంబరు 14

హంగెరీ అమెరికాదేశాల మధ్య ఉన్న సమస్యల ఎరిష్కారానికి కార్డినల్ జోసెఫ్ మిండ్‌జెట్టీ వ్యవహారంతో సహా సంతాపణలకు ఎద్దంగా ఉన్నామని హంగెరీ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వానికి నేడు తెలియజేసిందని అమెరికా విదేశాంగశాఖ యిక్కడ ప్రకటించింది

ఐరాసలో నవచైనాకు అర్హమైన స్థానం

చౌ-ఎన్ లై గౌరవార్థం కైరోలో ఏర్పాటు చేసిన విందులో నాజర్ ప్రసంగం

కైరో డిసెంబరు 15

నిజమైన చైనాకు అంటే ప్రజాచైనా రిపబ్లిక్‌కు ఐరాసలో స్థానం ఇవ్వకుండా, ఆ అంతర్జాతీయసంస్థ తన విధులను సక్రమంగా నిర్వహించడమెలా సాధ్యమో బోధపడకుండా వుందని అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ నిన్న యిక్కడ చైనా నాయకుల గౌరవార్థం యేర్పాటయిన ఒక విందు సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు

చైనా ప్రధాని చౌ ఎన్-లై ఉపప్రధాని చెన్-యీనిన్ననే యిక్కడకు వచ్చారు చైనా ప్రజారిపబ్లిక్‌కుఅర్హమైన స్థానం లభించేవరకు ఐరాస మనమంతా ఆశిస్తున్నవిధంగా సక్రమంగా వ్యవహరించజాలదనీ ప్రపంచ ప్రజలందరి విశ్వాసాన్ని మూరగొనజాలదనీ నాజర్ అన్నారు

సూయజ్‌కాలువ ప్రాంతంపై దురాక్రమణ జరిగిన సందర్భంలో చైనా ప్రజలు తమదేశం వల్ల ప్రకటించిన సంఘీభావానికి ఆయన కృతజ్ఞత వెల్లడించి అల్జీరియా అనకట్టతోసహా తమ దేశ ప్రజలు వివిధ రంగాలలో సాధించిన అభివృద్ధిని చైనా నాయకులు చూడగలరని నాజర్ అన్నారు

ఒక పెద్ద ఖండంపై (ఆఫ్రికా) స్వాతంత్ర్య భానూదయాన్ని వలస వ్యవస్థ పతనాన్ని తమ కండ్లముందు దర్శించగలుగు తున్నామని చైనా ప్రధాని తమ సమాధాన ప్రసంగంలో చెప్పారు

తమ ఉభయదేశాలు వైజ్ఞానిక రంగంలో చాలా సన్నిహితమైన ఒప్పందాలను కుదుర్చుకొన్నవనీ, పారిశ్రామిక రంగంలో కూడా పరస్పరం సహకరించుకుంటున్నవనీ యీ పరస్పర సంబంధాలు ఆసియా ఆఫ్రికాదేశాల సమైక్యతకూ శాంతికీ గణనీయంగా తోడ్పడగలవనికూడా ఆయన తమ ఆశాభావాన్ని ప్రకటించారు

విమానాశ్రయంలో ఘనస్వాగతం

కైరో డిసెంబరు 14

చైనా ప్రధాని చౌ-ఎన్‌లై నేడు పసరి వారంగా కైరో చేరుకున్నారు ఐక్య అరబ్ రిపబ్లిక్ (ఈజిప్టు) ప్రధాని అలిసాబ్రి, అధ్యక్షుడు నాజర్ తో చర్చలు

చౌ-ఎన్‌లై ఐక్య అరబ్బు రిపబ్లిక్‌లో

(మిగతా 3 వ పేజీలో)

సమితి సభ్యులు మంత్రివర్గ సభ్యులు విదేశాల దౌత్యప్రతినిధులూ విమానాశ్రయంలో ఘనమైన స్వాగతం మిచ్చారు

చౌ-ఎన్-లై గౌరవార్థం 21 సార్లు పిరంగులను ప్రేల్చి శతఘ్నివందనం ఘమర్పించారు సాధారణంగా రాజ్యాధినేతలకు చేసే ఈ మర్యాదను దౌత్య సంప్రదాయాలను బ్రద్దలు నెట్టి చౌ-ఎన్‌లైకి చేశారు

ఐక్య అరబ్బు రిపబ్లిక్‌లో ఇంతవరకు ఈ మర్యాద ఒక్క ప్రధాని నెహ్రూకు మాత్రమే జరిగింది

విమానాశ్రయంలో చౌ-ఎన్‌లైకి సైనిక వందనంకూడా సమర్పించారు

అంతకు కొన్ని గంటలు ముందే కీన్యా నుండి కైరో చేరుకొన్న చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్-యీ కూడా విమానాశ్రయానికి వచ్చారు

తొలిసారిగా ఆఫ్రికా రాక

ఆఫ్రికా ఖండానికి తను రావడం ఇదే మొదటిసారి అనీ స్వతంత్ర ఆఫ్రికా దేశాలన్నిటికి వాటి ప్రజలకూ ఆఫ్రికాలో స్వాతంత్ర్యం కోసం పోరాడుతూన్నవారి కందరికీ తమ జోహారులర్పించేందుకు ఈ అవకాశాన్ని వినియోగించు కుంటానని చౌ-ఎన్-లై విమానాశ్రయంలో ఒక ప్రకటన చేస్తూ అన్నారు

అనీయా ఆఫ్రికా ప్రజలు మొదటి నుండీ ఒకరికొకరు చేదోడు వాదోడుగా ఉన్నారని ఆయన అన్నారు

ఐక్యంగా ఉంటే ఆసియా ఆఫ్రికాప్రజలు జాతీయ స్వాతంత్ర్యాన్నీ ప్రపంచ శాంతినీ ఎరిక్షించాలనే ఉమ్మడి ఆశయ సాధనలో ఘనవిజయాలను స

విశాలాంధ్ర

బొంబాయి కార్మికులపై పోలీసు కాల్పులు

అధిక బోనసుకోసం ఆందోళన సలుపుతున్న బొంబాయి జవుళి కార్మికులపై పోలీసులు జరిపిన లాఠీ ఛార్జీని తుపాకికాల్పులను తీవ్రంగా ఖండిస్తున్నాం. కాల్పులు కాల్చడమే కాకుండా 150 మంది కార్మికుల్ని అరెస్టు చేయడంకూడా అక్రమమని నిరసిస్తున్నాం.

టక్కెను చంపదలచుకున్నప్పుడు పిచ్చి ఎత్తిందని పేరు పెట్టమన్నట్టు మిల్లు యజమానులకు వత్తాసుగా ఉంటూ కార్మికుల ఆందోళనను అణగదొక్కడమే పనిగా పెట్టుకున్న బొంబాయి పోలీసులు, తమ మీద ఎవరో రాళ్ళు రువ్వినట్టు కాకమ్మ కథ అల్లవచ్చుగాక! ఎక్కడ, ఎప్పుడు కాల్పులు జరిపినా ఇటువంటి పాట పాడటం పోలీసుల కలవాటేనని ఎవరెరుగని విషయం?

నిత్య జీవిత నిర్వహణకవసరమైన వస్తువులన్నిటికీ ధరలు పెరిగి తదనుగుణంగా జీతంగానీ కరువు భత్యంగాని పెరగక, నానా యిబ్బందులూ పడుతున్న కార్మికుల ప్రతుకుల్లోని గతుకులేమీ ప్రభుత్వానికి కాబట్టలేదు. కరువు భత్యమూ బోనసూ పెంచాలని ఆందోళన చేస్తున్న కార్మికుల కోర్కెల్లోని కొంతిత్యంకూడా ప్రభుత్వానికి కాబట్టు లేదు.

కాని, అధికలాభాలార్జిస్తూ కోట్లకు పడగలెత్తి, కార్మికుల కోర్కెలను కాలరాస్తున్న జవుళి మిల్లు యజమానులకు మాత్రం ప్రభుత్వం "అపద్బాంధవుడి" లా అడుకొంటోంది.

ఇంతకంటే అనుచితమూ అక్రమమూ ఇంకొకటి ఉండబోదనీ, ఇట్టి వైఖరివల్ల ప్రభుత్వమే పారిశ్రామికశాంతికి భంగం కలిగించినదవుతుందనీ తీవ్రంగా హెచ్చరిస్తున్నాం.

న్యాయమైన బోనసుకోసం కరువుభత్యంకోసం కార్మికులు సాగిస్తున్న ఆందోళన ఈనాటిదికాదు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు కమిటీలను కమిషన్లను వేస్తూనేవుంది. అయితేనేమి! ఎన్నాళ్లున్నా ఫలితం శూన్యం.

జీవితావసర వస్తువుల ధరల్లో కనీసం 25 శాతమైనా తగ్గించాలనీ, కొనుగోలు ధరలనుబట్టి కరువు భత్యం నిర్ణయించాలనీ, ప్రయివేటు రంగంలోను, ప్రభుత్వరంగంలోను కరువుభత్యం ప్రవేశ పెట్టనిచోట వెంటనే ఆ పద్ధతి అమలు పర్చాలనీ కార్మికుల కోరిక కొనుగోలు ధరల సూచికలో కుంభకోణం జరుగుతోందనీ దానివల్ల కార్మికవర్గం విపరీతంగా నష్టపడుతోందనీ, ఈ తప్పుడు ధరవరల పట్టీని తిరగరాయించాలనీ కార్మికుల అభ్యర్థన. అలాగే మిల్లుయజమానులు చూపెట్టే దొంగ లెక్కలమీద ఆధారపడకుండా న్యాయమైన స్థిరమైన కనీస బోనసు నిర్ణయించాలనికూడా కార్మికులడుగుతున్నారు.

ఇందులో ఏ ఒక్కటీ ప్రభుత్వం అంగీకరించ లేదు. చివరి వాని ముందు శంఖం పూదినట్లయింది. ఎంతసేపూ ఇంకా ఇంకా మిల్లు యజమానులకు సదుపాయాలు సమకూర్చడం తప్పితే, కార్మికుల యిబ్బందుల సంగతి పట్టించుకోవడంలేదు. ఇక లాభంలేదని ఈ అన్యాయాన్ని శాంతియుతంగా ఎదిరించడం కోసం కార్మికవర్గం సమాలోచనలుసాగిస్తోంది. అందులో బొంబాయిలో రెండు రోజులుగా అఖిల భారత కార్మిక మహాసభ కూడా జరుగుతోంది.

ఇటువంటి సందర్భంలో జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు చెందిన శాస్త్రీయ మజ్‌దూర్ సంఘమూ, బొంబాయి మిల్లు యజమానుల సంఘమూ సమ్మెకాయి ముప్పెన్నడో 15 రోజుల జీతం బోనసుగా యిస్తే చాలని ఒక ఒప్పందం పడుర్చుకొని, ఆ ఒప్పందాన్నే యీ నాటికి గూడా బొంబాయి జవుళి కార్మికుల మీద రుద్దాలని చూశారు. అది అన్యాయమనీ, ప్రతి వస్తువుహ ధరలు చుక్కలంటుతున్న యీ సమయంలో యీ స్వల్పబోనసు ఆపమూ - దూపమూ కాదనీ దీన్ని పెంచాలనీ జవుళి కార్మికులు అసమ్మతి ప్రదర్శనలు జరిపారు.

ఈ పాపానికి గాను బొంబాయి పోలీసులు మిల్లు యజమానులను పెనకవేసుకొని కార్మికులపై లాఠీ ఛార్జీచేసి కాల్పులు కాల్చి, 150 మందిని నిర్బంధంలో ఉంచారు.

ప్రభుత్వం నిర్బంధాలద్వారానూ లాఠీఛార్జీల ద్వారానూ కాల్పుల ద్వారానూ కార్మికవర్గాన్ని బెదరించగలననుకుంటే అది పట్టి భ్రమ మాత్రమే కాగలదని చరిత్ర చాటుతున్న సత్యం.

ఇప్పటికే దుర్భర పరిస్థితులలో భారత దేశమంతటా కార్మికవర్గం ఈ బోనస్ సమస్యమీద, కరువు భత్యంమీద అట్టుడికినట్టు ఉడుకుతున్నది. ప్రభుత్వం,వారి ఆందోళనలోని వాస్తవాన్ని సామరస్యాన్ని గమనించి, న్యాయమైన బోనసు యివ్వించడానికి కరువు భత్యాన్ని అధికం చేయడానికి తక్షణం తగు చర్యలు తీసుకోవడం అవసరమని హెచ్చరిస్తున్నాం.

2 వ అఖిలభారత మద్యపాన నిషేధ మహాసభ

హైద్రాబాద్‌లో ఈ నెల 21 నుంచి ప్రారంభం

హైద్రాబాద్ డిసెంబర్ 14

హైద్రాబాద్‌లో జరుగనున్న రెండవ అఖిల భారత మద్యపాననిషేధ మహాసభలో పాల్గొనడానికై కేంద్ర మాజీ ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ ఈ నెల 21 న ఇక్కడికి రానున్నారు.

ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డికి అతిథిగా వుంటారు.

రెండు రోజులపాటు జరిగే ఈ మహాసభకు శ్రీ మురార్జీ అధ్యక్షత వహిస్తారు. శ్రీ సంజీవరెడ్డి సభను ప్రారంభిస్తాడు.

ఈ మహాసభకు దేశం అంతటినుండీ దాదాపు 1500 మంది ప్రతినిధులు రాగలరని అన్ని రాష్ట్రాల మద్యపాన నిషేధశాఖల మంత్రులు కూడా ఈ మహాసభకు హాజరవుతారనీ ఆహ్వాన కమిటీ తెలియజేసింది.

ప్రణాళికాసంఘ సభ్యురాలు శ్రీ శ్రీమన్నారాయణ మద్రాస్‌ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం శ్రీమతి సౌందరమ్ (యు ఎన్) అఖిలభారత సర్వసేవాసంఘ కార్యదర్శి శ్రీ పురాణ్‌దండ్‌జైన్ ఇంకా అనేకమంది సర్వోదయ నాయకులు కూడా ఈ మహాసభలో పాల్గొంటారు. (పిటి)

పరిశ్రమలకు నేరుగా సబ్సిడీలివ్వడం మేలట

హైద్రాబాద్‌లో ప్రభుత్వరంగంలో పరిశ్రమలపై సదస్సును ప్రారంభిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

హైద్రాబాద్ డిశంబరు 14

ఏదైనా పరిశ్రమకు సహాయం చేయవలసివస్తే చౌకరేట్లపై ఆ పరిశ్రమకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడంకాక ఆ పరిశ్రమకు నేరుగా సబ్సిడీ ఇవ్వడమే అత్యుత్తమమని, పరిశ్రమలకు పరోక్షంగాచేసే సహాయంవల్ల రాష్ట్రాలమధ్య అవాంఛనీయమైన పోటీ యేర్పడుతున్నదని, అందువల్ల ఈ సమస్యను పునఃపరిశీలన చేయవలసి వున్నదని కేంద్ర ప్రభుత్వ ఉక్కు గనులు, భారీ ఇంజనీరింగ్ పరిశ్రమలమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడిక్కడ సూచించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్సు కళా అధ్వర్యాన ప్రభుత్వ రంగంలో పరిశ్రమల పై ఏర్పాటు చేయబడిన సదస్సుకు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవంచేస్తూ ఈ వివరాలు చెప్పారు.

(శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగంలో కొంత భాగాలు లోగడ ఇచ్చాం—సం)

జరుగుతున్న వ్యయాన్ని స్తంభింపజేయగల వ్యక్తే సమర్థుడైన ఆర్థిక మంత్రిగా లోగడ ఎరిగి శింబడేవారని వ్యయాన్ని స్తంభింపజేయడం సాధ్యం కానప్పుడు కనీసం కొంత కాలంవరకైనా ఆలస్యమయ్యేటట్లు చూడాలని ఆయన అన్నారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న ఆర్థికాభివృద్ధి దృష్ట్యా ఆర్థిక మంత్రి ఈ సమస్యపై మరింత హెచ్చుగా క్రియాశీలమైన పాత్రను నిర్వహించవలసి వున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

పెట్టుబడి అవసరమైన పరిశ్రమల నిమిత్తం బంకాన్ని విధించవచ్చునని తాను లోగడ చెప్పినవిషయాన్ని ప్రస్తావిస్తూ పబ్లిక్ ప్రైవేటు రంగాలు రెండింటిలోనూ వున్న పరిశ్రమలపై ఈ సుంకాన్ని విధించవచ్చునని ఆయన తెలియజేశారు.

ప్రేరణాత్మక దర్యాప్తు విషయం ప్రస్తావిస్తూ కమ్యూనిస్టు రాజ్యాలలోగాని బేదా పెట్టుబడిదారీ దేశాలలోగాని పరిశ్రమలు నడపడానికి ప్రేరణాత్మక దర్యాప్తు అవసరమని ఆయన అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ డి యస్ రెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు. (పి వి)

ఎన్నికల ఖర్చుల సమర్పణ చట్టంలో నుండి తీసివేయాలనే బిల్లు

న్యూఢిల్లీ డిసెంబరు 13

అభ్యర్థుల ఎన్నికల ఖర్చును గురించిన నివేదికను సమర్పించాలని ఎన్నికల చట్టంలో గల అంశాన్ని తొలగించడానికి ఉద్దేశించిన బిల్లును ప్రజాభిప్రాయానికి పంపడానికి నేడు రాజ్యసభ ఆమోదించింది.

ఈ తీర్మానాన్ని శ్రీ యమ్. పి. భార్గవ (కాంగ్రెసు) ప్రతిపాదించారు.

అరబ్బుల ఐక్యత: నాజర్ ఆశాభావం

ట్యునీషియా అధ్యక్షునికి సందేశం

ట్యూనిస్ డిసెంబరు 15

అరబ్‌జాతి సమైక్యతకోసం జరిగే న్యాయసమ్మతమైన కృషితో ట్యునీషియా అరబ్ రిపబ్లిక్‌కు సహకారం పెంపొందగుందని ఆశాభావాన్ని అధ్యక్షులు నాజర్ నిన్న ట్యునీషియా అధ్యక్షులు బోర్గిబాకు పంపిన ఒక సందేశంలో పేర్కొన్నారు.

ట్యునీషియాకుచెందిన బిజెర్తాపై ఇకకేంద్రాన్ని ఫ్రెంచివాడు జరిపిన దాడిని సందర్భంగా యేర్పాటయిన పుష్పవాలలో పాలొని తిరిగి వెళ్తూ నాజర్ ఈ సందేశం పంపారు.

ట్యూనీషియా మిత్రజాతుల మధ్య మీ సరసన గడిపిన యీ కొద్ది వ్యవధిని ఎల్లప్పుడూ గుర్తుంచుకో గలన నికూడా ఆయన యీ సందేశంలో చెప్పారు.

అరబ్ ప్రజలు మరిన్ని గణనీయమైన విజయాలు సాధించగలరనే తన విశ్వాసం యీ పర్యటనతో మరింత దృఢపడిందని ఆయన అన్నారు.

విదేశ రసాయనిక కంపెనీలతో రష్యా లావాదేవీలు

మాస్కో, డిసెంబరు 14

ఇంగ్లాండ్ పశ్చిమ జర్మనీ ఇటలీదేశాలలోని రసాయనిక కంపెనీలతో లావాదేవీలకు తాము సిద్ధమని సోవియట్ ప్రభుత్వ పెట్రోలు రసాయనిక పరిశ్రమలశాఖ ఉపాధ్యక్షుడు విక్టర్ ఫెడరోవ్ నేడు ప్రకటించారు.

వచ్చే ఏడు సంవత్సరాలలో సోవియట్ రసాయనిక పరిశ్రమ అభివృద్ధిని గురించి పత్రికా విలేకరుల సమావేశంలో శ్రీ ఫెడరోవ్ ప్రసంగిస్తూ యీవిషయం చెప్పినట్లు టాస్ వార్తా సంస్థ ప్రకటికనింది.

గతరాత్రి జరిగిన సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ సమావేశంలో యీ అభివృద్ధి పథకాన్ని ఆమోదించారు.

రసాయనిక పరిశ్రమాభివృద్ధి మూలకంగా విదేశీ వ్యాపారం విస్తృత మౌతుందని ఫెడరోవ్ చెప్పారు అయినప్పటికీ యీపథకం జయప్రదం కావటానికి ప్రధానంగా దేశంలోని వనరులపై ఆధారపడతామనీ, బయట దేశాలపై ఆధారపడేటట్లుగా యీ పథకాన్ని అమలుజరపబోమన్నారు.

ఇంగ్లాండ్, పశ్చిమజర్మనీ, ఇటలీ దేశాలలో కొన్ని పరిశ్రమలకో రసాయనిశాస్త్ర విషయంలో నెరపుతున్న సహకారం లాభదాయకంగా ఉందనీ, ఉభయులకు అనుకూలమైన పద్ధతిపై యీ సహకారం కొనసాగుతుందని చెప్పారు.

జాతీయ రైల్వే వినియోగదారుల సభ

శ్రీ దాసప్ప ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, డిశంబరు 13

రైల్వేలు పనిచేసే పద్ధతిలో చాల అభివృద్ధి సాధించ బడిందని రైల్వే మంత్రి శ్రీ దాసప్ప నేడిక్కడ అన్నారు.

జాతీయ రైల్వే వినియోగదారుల సలహా సమితి 16 వ సభను శ్రీ దాసప్ప ప్రారంభిస్తూ ఈ సంవత్సరం మొదట 7 నెలల లోను గ్రాడ్‌గేజ్‌పై లోడింగ్ గత సంవత్సరం కంటె 11 శాతం పెరిగిందని అన్నారు.

అదనపుశిస్తు భారాన్ని తగ్గించి చూపడానికి ముఖ్యమంత్రి యత్నం

[అదనపు శిస్తు చట్టంద్వారా రైతాంగంపై ఏడాదికి 8 కోట్ల రూపాయల మేరకు అదనపు పన్నుభారం పడుతుండగా ముఖ్యమంత్రి ఆ భారాన్ని తగ్గించి చూపడానికి ప్రయత్నిస్తున్నారని కొన్నిపాంతాలలో శిస్తులు మూడురెట్ల వరకు పెరుగుతున్నవనీ వనరుల సేకరణకై ప్రతిపాదనలు చూపుతున్న ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించకుండా రైతాంగంపై పన్నుల భారాన్ని మోపడానికే ప్రభుత్వం నిశ్చయించుకొంటే సత్యాగ్రహం అప్పుడని ఈవ్యాసంలో శ్రీ వై వి కృష్ణారావు హెచ్చరిస్తున్నారు]

అదనపుశిస్తుచట్టం రద్దుకావాలనే ఆందోళన రాష్ట్ర వ్యాపితంగా వస్తోంది. రాజకీయ భేదాభిప్రాయాలు లేకుండా కాంగ్రెసుతో సహా అన్ని పార్టీవారు ప్రజాసంస్థలు యీ చట్టం రద్దు కావాలని కోరుతున్నాయి. రైతాంగం ఆర్థికఇబ్బందులను ప్రభుత్వంగమనించవలసిందే. అదనపు భారాన్ని మోయగలరా లేదా అనేవిషయాన్ని ఎరిలించకుండాభూమిశిస్తువిపరీతంగా పెంచడంజరిగింది. ప్రణాళికావసరాలకు రక్షణ శక్తిని పెంపొందించు కోడానికి అవసరమైన నిధులు సమకూర్చుకోడానికిగాను అనేక ప్రత్యామ్నాయ మార్గాలుండగా అట్టి మార్గాలను చేపట్టకుండా సామాన్య ప్రజానీకం పైన రైతాంగంపైన దామదమైన భారాలుమోపడం ఒక్కటే మార్గమన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరించడాన్ని ప్రజానీకం ఏ మాత్రమూ ఆమోదించలేకుండా వున్నది. అదనపుశిస్తు చట్టం రద్దుకై గత ఏడాది బ్రహ్మాండమైన ఆందోళన జరిగింది. అఖిలపక్ష కార్యావరణ సమితి ఎలుపనుండుకొని సత్యాగ్రహ పోరాటానికి అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయి. పైగా ఏడాదితో దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడిన కారణంగా సత్యాగ్రహం శాస్త్రాలికంగా వాయిదా వేయబడింది.

ప్రభుత్వం విశాల ప్రజాభిప్రాయాన్ని గమనంలోకి తీసుకోలేదు. చట్టంలో కొద్ది మార్పులు మాత్రం చేసింది.

సవరణల తరువాత ఈ అదనపుశిస్తు చట్టం ద్వారా ఏడాదికి 5.4 కోట్ల రూపాయలుఅదనపు ఆదాయం ప్రభుత్వానికి లభిస్తుందని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ప్రకటించారు. అదనపుభారం మంత్రిగారు ప్రకటించిన మొత్తం కంటె హెచ్చుగానే వున్నదని మేము ఆనాడే చెప్పాము. ఈ చట్టాన్ని రద్దు చేయాలని యిటీవల ఆనెంద్లిలో ప్రతిపక్షం నాయకులందరూ కోరినప్పుడు, యీ చట్టం ద్వారా వచ్చే అదనపు ఆదాయం ఏడాదికి 2.7 కోట్లు మాత్రమేనని చెప్పడం చాలా ఆశ్చర్యంగా వున్నది. ప్రణాళికావసరాలకు ధనం వచ్చే మార్గంమారిస్తే అదనపు శిస్తు చట్టాన్ని రద్దుచేయడానికి తాను సిద్ధమేనని సంజీవరెడ్డిగారు చెప్పడం కూడ ఏమాత్రం సబబుగానూ లేదు, సహేతుకంగానూ లేదు.

8 కోట్లకు మించి అదనపు భారం

1954 నుంచీ వరుసగా భూమిశిస్తు నీటి తీరువాలను పెంచడం జరిగింది. 1956-57 లో భూమిశిస్తు ద్వారా ప్రభుత్వానికి వచ్చింది 7.52 కోట్లు కాగా 61-62 సంవత్సరానికి అది 11.90 కోట్లకు 63-64 సంవత్సరంలో 17.68 కోట్లకు పెరిగింది. 61-62 నాటికే భూమిశిస్తు నూటికి 75 వంతులు పెరిగింది. అదనపు శిస్తు చట్టంద్వారా యీ పెరిగిన శిస్తు దాదాపు రెట్టింపు అయింది. యీ ఎడయం క్రింది ప్రభుత్వ లెక్కలను పరిశీలిస్తే స్పష్టమవుతోంది.

వివిధ సంవత్సరాలలో ప్రభుత్వ రెవిన్యూ డిమాండు వసూళ్ళు ఎలా వున్నాయో ఈ క్రింది పట్టిక ద్వారా తెలుస్తుంది.

జిల్లా	అదనపుశిస్తుచట్టానికి ముందు వల్లపుశిస్తు మెట్టశిస్తుల మొత్తం రూపాయలలో	అదనపు శిస్తు చట్టం తరువాత రూపాయలలో	పెరుగుదల రూపాయలలో
శ్రీకాకుళం	4403759	8528731	4118972
విశాఖపట్నం	3242080	5449298	2207288
తూర్పుగోదావరి	6362706	11522784	5160080
పశ్చిమగోదావరి	7288805	12036740	4747936
కృష్ణా	6870947	12067079	5096732
గుంటూరు	7991177	13980260	5989083
నెల్లూరు	4874699	8348608	3473909
కడప	2097337	3537231	1439894
కర్నూలు	4303864	7737700	3333836
అనంతపురం	2274955	4411840	1136885
చిత్తూరు	2476205	4310237	1834032
అదిలాబాదు	1774375	3307077	1532702
నిజామాబాదు	4492850	7042987	2550237
మెదక్	4072171	6129724	2057553
నల్గొండ	3794439	5936683	2142442
కరీంనగర్	4246084	6564224	2318160
మహబూబ్‌నగర్	3983877	6443661	2459784
ఖమ్మం	2885791	4020952	1335163
వరంగల్	3789280	5790542	2021282
హైదరాబాదు	2110949	2610194	599245
	82871030	139755870	57188852

వసూలు రెవిన్యూ డిమాండు | వసూలయిన మొత్తం | మొత్తం డిమాండులో వసూలు శాతం

1367	1677 లక్షలు	1230 లక్షలు	73%
1368	1724 "	1204 "	69.8%
1369	1821 "	1378 "	75.7%
1370	1864 "	1125 "	66.8%
1371	1890 "	1437 "	76%
1372	2452 "	1698 "	68%

1371 ఫసలీలో 18 కోట్ల 90 లక్షల రూపాయలున్న రెవిన్యూడిమాండు 1372 ఫసలీలో అమాంతం 24 కోట్ల 92 లక్షలకు పెరిగింది. ఇది అదనపు శిస్తుచట్టం ఫలితమే. వివిధ జిల్లాలలో రెవిన్యూడిమాండు 1371 లోనూ 1372 ఫసలీలోనూ ఎలావున్నదీ యీ క్రింది పట్టికవల్ల తెలుసుకోవచ్చును.

జిల్లా	1371 ఫసలీ భూమిశిస్తు డిమాండ్ (సెస్సులతో సహా)	1372 ఫసలీ భూమిశిస్తు డిమాండ్ (సెస్సులతో సహా)
అదిలాబాదు	10848446	13897043
హైదరాబాదు	9246023	9482456
కరీంనగర్	7228738	7549231
ఖమ్మం	5093808	8693116
మహబూబ్‌నగర్	6014830	7761335
మెదక్	8061585	7933302
నల్గొండ	7324770	7875214
నిజామాబాద్	9844115	9597367
వరంగల్	6829838	6441813
శ్రీకాకుళం	9318805	12377712
విశాఖపట్నం	10514787	11734981
తూర్పుగోదావరి	10119711	27413117
పశ్చిమగోదావరి	16577854	20934085
కృష్ణా	18411887	20397729
గుంటూరు	21694180	38986399
నెల్లూరు	14616889	10101800
చిత్తూరు	6305444	8694453
కడప	5218108	9248109
అనంతపురం	5930284	10184750
కర్నూలు	11762094	16860067
	204574752	262168214

శ్రీ వై. వి. కృష్ణారావు

ప్రధానకార్యదర్శి ప్రదేశ్ రైతుసంఘం

ఈ పట్టికను బట్టి అదనపుశిస్తు చట్టం వల్ల వివిధ జిల్లాలలోను 5 కోట్ల 72 లక్షల శిస్తు పెరిగిందని తేలుతోంది. ఇది మొత్తం పెరుగుదలకాదు. రాష్ట్రంలో మెట్ట భూములుగానే నమోదయి ప్రభుత్వ జలధారాల క్రింద తరి సాగుచేయబడుతూ నీటి తీరువా ప్రత్యేకంగా వసూలు చేయబడే భూములు ఆంధ్ర ప్రాంతములో దాదాపు 16 లక్షల యకరా ఉన్నాయి. మెట్టభూములు అదనపుశిస్తు చట్టం పరిధిలోనివి. వీటిలో నీటితీరువాయి పెంచుతూ ప్రభుత్వం వేరే జీవోను ప్రకటించింది. దీని ఫలితంగా పెరిగిన శిస్తు పైపట్టికలో చేరలేదు. అందువల్ల ఈ మొత్తాన్నికూడా కలుపుకుంటే అదనపు భారం 8 కోట్లకు పైగానే వుంటుంది.

వనరుల విషయం ఆలోచించేటప్పుడు ఒక వాస్తవ విషయాన్ని గమనించడం అవసరం. ప్రభుత్వ దుబారా తగ్గించడం మరొక ముఖ్యమయిన ప్రభుత్వ యంత్రాంగం ఖర్చు అసలు ఏటి లాభమేమీ తలబడుపుగా పరిణమిస్తోంది. దీనిని తగ్గించాలి.

రాష్ట్రంలో కూడ ప్రత్యామ్నాయ వనరులు అనేకం ఉన్నాయి. మద్యపాన నిషేధం అదరణలో విఫలమయింది. దీనిని కాంగ్రెసువారుగూడ యీ నాడు అంగీకరిస్తున్నారు. దాని రద్దుచేయవలసిందిగా మన రాష్ట్రంలోని 130 మంది కాంగ్రెసు శాసనసభ్యులు ముఖ్యమంత్రికి ఒక మహజరుకూడా లోగడ ఇచ్చారు. నీరాపానం వేలంవల్ల యీ ఏడాది వచ్చిన ఆదాయం 1 కోటి మాత్రమే. మద్యపాననిషేధం రద్దయితే ఏడాదికి 10 - 12 కోట్లు తేలికగా వస్తాయి.

ప్రభుత్వ యంత్రాంగంలోని తలకుమించిన ఖర్చును దుబారాను తగ్గిస్తే ఏడాదికి 2 3 కోట్లు మిగల్చవచ్చును. మన రాష్ట్రంలో గత ఏడాది బడ్జెట్‌లో జమీందార్లకు నష్టపరిహారం క్రింద 1 కోటి 50 లక్షలు కేటాయించారు. యీ పరిహారాల చెల్లింపును 5 ఏండ్ల వరకు వాయిదావేసి ఆ మొత్తాలకు ప్రభుత్వం బాండ్లను జారీచేయవచ్చును.

ఇట్టి ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరిస్తే సామాన్య ప్రజానీకంపై భారం మోపకుండానే ప్రణాళికలకు రక్షణకు అవసరమైన ధనాన్ని తేలికగా సేకరించవచ్చు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఇప్పుడయినా ఇట్టి ప్రత్యామ్నాయ మార్గాలుచేపట్టేటట్లు ఆందోళనచేయాలి. మారాంతరం చేకనే రైతాంగంపై అదనపుశిస్తు విధించబడిందని ముఖ్యమంత్రిగారు చెప్పే వాదన వాస్తవం కాదు.

మూడు రెట్లు శిస్తు పెరుగుదల

ఎకరానికి రు 30 ల శిస్తు గత ఏడాదిదేనెం బరులోదట్టంలోనేయిడిన వనరణ లతర్వాతకూడా కొన్ని భూములలోని శిస్తులు నూటికి నూరు పాళ్ల 300 పాళ్లకొన్ని సందర్భాలలో 400 పాళ్ల వరకూ పెరిగాయి.

మామూలు తరువాత నాడా మొదటి రకం జలధారాల క్రింద ఒక నాడు భూమిలోనికి యికరానికి నెల్లులలో సుమారు 35 రూపాయలు నుండి 39 రూపాయలకు చేలించబడుతుంది.

భూమి శిస్తు నూటికి నూరుపాళ్లు పెరుగుతుందని చట్టంలో చెప్పినా ప్రతి తరగతి భూమికి ఒక కనిష్ట రేటు నిర్ణయించడంవల్ల అమలులో భూమిశిస్తు 3 4 రెట్లు పెరుగుతోందనీ అందువల్ల పలానా కనిష్ట రేటుకు తగ్గరాదనే నిబంధనను తొలగించాలనీ చెసిన న్యాయమైన సహేతుకమైన ప్రతిపాదనను ప్రభుత్వం నిరాకరించింది. దీనివల్ల చట్టంలో చెసిన హద్దుల తరువాత కూడా కొన్ని భూములలో ఎల్లపు శిస్తులు మూడు నాలుగు రెట్లు పెరుగుతున్నాయి. ఉదాహరణకు రాజోలు తాలూకాలో 10 వ తరగతి పల్లపు భూమి శిస్తు రేటు రు 4-12 నత్తైతే ఇప్పుడది 12 రూపాయల వరకు పెరుగుతోంది. అలాగే కైకలూరు తాలూకాలో 9 వ తరగతి పల్లపు భూమిలో ప్రస్తుత శిస్తు రు 4-12 నత్తైనలు ఇప్పుడది 12 రూపాయల వరకు పెరుగుతోంది. అలాగే నెల్లూరు జిల్లా కోవూరు తాలూకాలో 20 వ తరగ భూమికి సెటిల్మెంటు రేటు రు 3 లు ఇప్పుడది 12 రూపాయలకు పెరుగుతోంది.

ప్రభుత్వం ప్రజాదిమాంసను గమనించి యీ అదనపుశిస్తు చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి. ఉత్తరప్రదేశ్ మధ్యప్రదేశ్ బీహార్ రాష్ట్రాల్లో యిట్టి అదనపుశిస్తు చట్టాలను ఆ ప్రభుత్వాలు యిటీవలనే రద్దుచేసుకున్నాయి. అయినప్పటికీ మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ విధంగా ఎందుకు చేయడు. ఇదే నేడు మన రాష్ట్ర ప్రజానీకం ముందున్న సమస్య.

సత్యాగ్రహానికి తయారుకావాలి

ఈ సమస్యపైన బంగారు వంటక సమస్యపైన ప్రభుత్వం గనుక తన వైఖరిని మార్చుకోక మొండిగా వ్యవహరిస్తే రైతులు వ్యవసాయ కార్మికులు కాంతియుత సత్యాగ్రహానికి పూనుకోవాల్సి ఉంటుంది.

దేశాభివృద్ధికి ప్రభుత్వరంగం పెంపుదల ముఖ్యం

జయపూర్ కాంగ్రెస్ కార్యకర్తల సభలో ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

జయపూర్ డిసెంబరు 14

భారతదేశం త్వరగా ఆర్థికాభివృద్ధి చెందాలంటే పల్లికరంగం విధిగా అభివృద్ధి చెందవలసి ఉందని ప్రధాని నెహ్రూ నేడిచ్చిన మాట్లాడుతూ ఉద్ఘాటించారు

పైవేటురంగంకూడా దీని ప్రక్కన అభివృద్ధి చెందుతుందనీ అయితే, ఆర్థిక విధానం ఒకే మార్గంలో ఉండాలనీ అదికూడా ప్రభుత్వం నిర్ణయించాల్సి ఉందనికూడా చెప్పారు.

ఇచ్చట కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ యీ విషయం చెప్పారు.

ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి ద్వారా నే దేశంలో పేదరికాన్ని తుడిచి పెట్టగలమన్నారు.

పెరుగుతున్న జనాభా దృష్ట్యా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసుకొనటంతోబాటు మూల పరిశ్రమలను లఘు పరిశ్రమలను సమన్వయ పరచి అభివృద్ధి చేయవలసి ఉందని కూడా శ్రీ నెహ్రూ చెప్పారు.

పంటలు దెబ్బతిన్నందుకు గత కొద్ది సంవత్సరాలలోనూ వ్యవసాయ పంటల ఉత్పత్తులు తగ్గిపోయాయనీ దీనిప్రభావంవలన పరిశ్రమల కంటే ఇతర రంగాలపై చెడుపరిణామాలు కలుగుతున్నాయనీ ఆహారధాన్యాలను ఎగుమతి చేయవలసినదిపోలు భారతదేశానికి ఆహారధాన్యాల దిగుమతి కొనసాగటం దురదృష్టకరమైనదన్నారు.

అభివృద్ధి పథకాలను అమలుపరచటంలో పరిపాలనా యంత్రాంగంలో చురుకుదనం లేకపోవటం, ప్రభుత్వ యంత్రంలో మెత్తదనం సంవత్సరాల తరబడిగా వస్తున్న విధానాలు త్వరగా ఎనిజరగటానికి ఆటంకంగా ఉన్నాయనీ, యిందుమూలకంగా దేశం ఎంతోమూల్యం చెల్లించవలసి వస్తోందనీ అనిపిస్తే పెంపుదలకు కూడా యివే కారణాలనీ చెప్పారు.

నూతన కార్యాలను వెంటనే చేపట్టడానికి నూతన పద్ధతులను చేపట్ట వలసి ఉందన్నారు.

అన్ని రాష్ట్రాలు మొత్తంమీద బాగానే పని చేస్తున్నాయనీ, అయితే, పాత విధానాల నుండి బైటపడలేక పోతున్నాయనీ అందువలననే ఒక పైలు కదలటానికి అనేకరోజులు పడుతోందనీ చెప్పారు. ఇందుకు ఉదాహరణగా భాక్రా ప్రాజెక్టు విషయం చెబుతూ ఒక నిర్ణయం చేయటానికి ఎది నుండి పదిహేను రోజులు పడుతోందనీ యీలోగా రోజుకు ఎనిమిదినుండి 10 లక్షల రూపాయల వరకు నష్టం కలుగుతోందనీ చెప్పారు.

ప్రణాళికా అమలులో కొన్ని లోపాలు జరిగినమాట నిజమేననీ, అయితే, కొన్ని రంగాలలో చెప్పుకోతగ్గ అభివృద్ధి సాధించామన్నారు. అక్కడా అక్కడా కొన్ని లోపాలు ఉన్నంత మాత్రాన ప్రణాళికను రద్దుచేయమనటం సరికాదన్నారు. ఈ ఆలోచన నిస్పృహ వల్ల కలిగిందనీ ప్రణాళికను వ్యతిరేకించే వారు ముందుముందుగానే దీర్ఘ ఆలోచన గానిచేయటం లేదన్నారు. ప్రణాళికను అభివృద్ధి చేయాలని చెప్పవచ్చునుగానీ, అసలు ప్రణాళికే వద్దనటం, పైన్యాన్ని సరిగా మోహరించకుండా ధైర్యంగా పోల్లాడమని చెప్పటం వంటిదే నన్నారు.

ప్రణాళిక అమలు జరపడం ఒక రకంగా పీదరికంపై వెనుకకాటుతనంపై యుద్ధంవంటిదేనని మనం ఏమిచేయాలో ముందు నిర్ణయించుకోకపోతే మనం క్రమబద్ధమయిన అభివృద్ధి

సైన్యం తగ్గింపుకు సోవియట్ యోచన

కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటి సమావేశంలో క్రుశ్చేవ్ ప్రకటన

మాస్కో, డిసెంబరు 14

సోవియట్ యూనియన్ తన సైన్యాన్ని తగ్గించేందుకు గల అవకాశాలను పరిశీలిస్తుందని సోవియట్ ప్రధాని నికిటా క్రుశ్చేవ్ ప్రకటించారు

నిన్న జరిగిన సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటి సమావేశంలో ప్రకటించారని టాస్ వార్తాసంస్థ నేడు తెలియజేసింది

ఈ సమావేశంలో అంతర్జాతీయ వ్యవహారాలపైన సోవియట్ యూనియన్ విదేశాంగ విధానంపైననే శ్రీ క్రుశ్చేవ్ ప్రధానంగా మాట్లాడారు

బ్రహ్మాండమైన నిర్మాణ పథకాలను కొనసాగించడంలో సోవియట్ నిమగ్నమైవుంది ఎలాంటి దురాక్రమణనైనా అంతమొందించడానికి సోవియట్ యూనియన్‌కు అవసరమైన సాధన సంపత్తి వుందనీ అది అవసరానికి మించికూడా వుందనీ ఆయన తెలియ జేశారు

1984 వ సంవత్సరానికి బడ్జెటులో మిలిటరీ వ్యయాన్ని తగ్గించే ప్రతిపాదనను వచ్చే సుప్రీం సోవియట్ సమావేశంలో ప్రవేశ పెడతామని ఆయన తెలియజేశారు

ఆయన ఇంకా ఇలా అన్నారు

ప్రస్తుతం ఈ రోజుల్లో నిలిస్తున్న సాంఘిక వ్యవస్థలు కలిగిన దేశాల మధ్య శాంతియుత సహజీవనమొక్కటే సవ్యమైనది యుద్ధ ప్రయత్నాల్లో గాకుండా శాంతిరంగాల్లో పోటీ పడమని సోవియట్ ప్రతిపాదిస్తూ వుంది. జీవించాలనే దే మా కోరిక ఇదే కోరిక పశ్చిమ దేశాల్లోకూడ వ్యాపిస్తూంది నేటికాల పరిస్థితులను గుర్తించి ప్రజలయొక్క కోర్కెలను మన్నించక తప్పదు. నిరాయుధీకరణను అంగీకరించక తప్పదు తన లక్ష్యాన్ని సాధించే పోరాటంలో సోవియట్ యూనియన్ తన ప్రయత్నాలను విరమించదు అని అన్నారు

మిగతా ప్రపంచంయొక్క శ్రద్ధతో నిమిత్తంలేకుండానే అమెరికాకు శ్రద్ధత ఉండగలదని అమెరికా భావించడంలేదన్న డీన్‌రస్క్ ప్రకటనకు క్రుశ్చేవ్ హర్షం వెలిబుచ్చారు

'ఉన్మాదులు ఐన సైనిక దురాక్రమణ తత్వంతోకూడిన వరాలనుఅరికట్టకపోతే అమెరికాకుదితరరాజ్యాలకుతప్పనిసరిగాచేకూరగల ప్రమాదాలను వివారించడం కొరకై ఆ వర్గాలను అదుపులో పెట్టగల మనోబలాన్ని అమెరికాలోని విజ్ఞతగల వర్గాలు ప్రదర్శించగలవని ఆశిస్తున్నానని చెప్పారు

అమెరికాలోని సైనికతత్వవర్గాలు మరల క్యూబాకు వ్యతిరేకంగా ఉద్రిక్తతకొనసాగించే కార్యకలాపాలు సాగిస్తున్నారని తెలియజేశారు

అమెరికా క్యూబా వ్యతిరేకశక్తులన్నింటినీ విప్లవ క్యూబాకు వ్యతిరేకంగా సమీకరించే ప్రయత్నాలు అంతకంతకూ ఎక్కువగా కనిపిస్తున్నాయి అన్నారు వెనిజులాలోని ప్రభుత్వ వ్యతిరేకవర్గాలకు క్యూబాఆయుధాలు వంపించిందనే ప్రచారం కేవలం అహేతుకల్పన అని ఆయన అనిచింరు

మీ కత్తులు యుశిపించి నిప్పుతో చెలగాట మాడవద్దని క్యూబాపై చేయిచేసుకోడానికి ప్రయత్నిస్తే అంతర్జాతీయ పరిస్థితితో రంగం వాటిల్లుతుందని దురాక్రమణదార్లను హెచ్చరించారు.

క్యూబాకు అండదండలు

క్యూబా స్వాతంత్ర్యాన్ని హరించడానికి ప్రయత్నిస్తే అది బిరాస ప్రణాళికనే మొత్తంగా ఉల్లంఘించడం కాగలదన్నారు విప్లవ క్యూబా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం కల్పించుకొనడం గానీ ఆ దేశంపై దురాక్రమణ జరపడంగానీ జరిగితే సోవియట్ యూనియన్‌తోసహా అన్ని దేశాలమీద దాని ప్రభావం పడుతుందని చెప్పారు.

క్యూబారిపబ్లిక్‌పట్ల సోవియట్ యూనియన్ స్పష్టమైన బాధ్యతలను స్వీకరించిందని అమెరికా సైనిక దురాక్రమణ తత్వవాదులు క్యూబాపై దాడికి తలపడితేక్యూబా ఒంటరిది గాదని గతంలో అనేకసార్లు స్పష్టం చేశామని అదే మరల పునరుద్ఘాటిస్తున్నామని చెప్పారు

అమెరికాతో సత్సంబంధాలను నెలకొల్పుకోవాలనే క్యూబా ప్రభుత్వ వాంఛను సోవియట్ ఆహ్వానిస్తుందని ఆయన అన్నారు

శుభ ప్రారంభం

అణ్వస్త్ర పరీక్షల నిషేధం విషయమై మాస్కోలో జరిగిన ఒప్పందాన్నీ రోదసిలోకి ఆణ్వాయుధాలను పంపకూడదని జరిగినఒప్పందాన్నీ ప్రస్తావించి ఇవి తొలి దశ్యలు మాత్రమే అని క్రుశ్చేవ్ అన్నారు అసలు నిరాయుధీకరణకు దారి తీయగల మార్గాన అడుగిడి గమ్యాన్ని చేరే వరకు ఆ మార్గాన్ని అనుసరించి పోవడం అనేదే ముఖ్య విషయం

ఇందుకు సోవియట్ యూనియన్ నిన్న లాగానేతనవేళకూడాఉద్దంగాఉంది ఈవిషయమై పశ్చిమ దేశాల్లో ఎవరికయినా అనుమానం ఉంటే మా చిత్తశుద్ధిని వారు పరీక్షించవచ్చు

నిరాయుధీకరణకై ఈ క్షణంలో ఓడరేవుకి కుదుర్చుకొని దానిని అమలు జరపడానికి మేము ఎదురుగా ఉన్నాము అని ఆయన వొక్కి చెప్పారు

సోవియటు తదితర వార్సా సంధి దేశాల కన్నా అట్లాంటిక్ కూటమి దేశాలకే సైనికులు మామూలు ఆయుధాలూ ఎక్కువ ఉన్నాయని చెప్పుకుంటూకూడా సాయుధ బలాలనుగాని సైనికులనుగాని తగ్గించుకోడానికి పశ్చిమరాజ్యాలు ఈ నాటికీ సమ్మతించక పోవడం ఆశ్చర్యకరంగా ఉందని క్రుశ్చేవ్ విమర్శించారు

దక్షిణ వియత్నాం ప్రజా పోరాటానికి అండ

దక్షిణ వియత్నామ్ గురించి ప్రస్తావించి

(మిగతా 8 వ కాలంలో)

అధిక శిస్తులకు వ్యతిరేకంగా ఐక్య పోరాటం

అత్మకూరు బహిరంగ సభలో కమ్యూనిస్టు నాయకులవిజ్ఞప్తి

హైదరాబాదు డిశంబరు 14

నంగారెడ్డి తాలూకా కమిటీ ఆధ్వర్యాన ఈ నెల 12 వ తేదీన అత్మకూరులో బహిరంగసభ జరిగింది

ఈ సభకు తాలూకా కమ్యూనిస్టు కమిటి కార్యదర్శి శ్రీ నారాయణరెడ్డి అధ్యక్షతవహించారు శాసనసభ్యులు శ్రీ ఆయల్ల రామచంద్రారెడ్డి ఉపన్యసిస్తూ అధిక శిస్తుకు వ్యతిరేకంగానూ, బంజరు భూములకు పట్టాలు సాధించుకోవడానికి రైతాంగమంతా ఐక్య పోరాటాన్ని నడపవలసిన అవశ్యకతను గురించి వివరించారు

కార్మిక నాయకుడు శాసనసభ్యుడు శ్రీ ముగ్దుం మొయిద్దీన్ మాట్లాడుతూ, జిల్లాలో పంచాయతీ ఎన్నికలకు ముందు తలమెత్తిన గూండాయిజాన్ని యెదుర్కోవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు గ్రామాల సామరస్యాన్ని భగ్నంచేసే విచ్ఛిన్న శక్తులను సాంఘిక వ్యతిరేక శక్తులను కనిపెట్టి ఉండవలసినదిగా ప్రజలకోరారు గ్రామాల్లో కాంతిద్రవ్యలను నెలకొల్పేందుకు, ఈ గూండాగిరీకి వ్యతిరేకంగా రక్షణమే చర్యలు తీసుకోవలసిందిగా ఆయనప్రభుత్వాన్నిడిమాండ్‌చేశారు

రాజకీయ విభేదాలతో నిమిత్తం లేకుండా బంజర్ల పట్టాలకు అధికశిస్తులకు వ్యతిరేకంగా రైతుల న్యాయమైన కోర్కెలు సాధించడానికి ఐక్య పోరాటం సలపవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు

శ్రీగోవిందన్‌నాయర్ రాజీనామా విషయమై సంజీవయ్య విజ్ఞప్తి

న్యూఢిల్లీ డిసెంబరు 14

కొత్త కార్యవర్గం యేర్పడేవరకు తన సత్యత్యాగికిచ్చిన రాజీనామాను ఉపసంహరించుకోవలసినదిగా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దిసంజీవయ్య శ్రీ సి శెగోవిందన్‌నాయర్‌కు విజ్ఞప్తిచేస్తూ యీ వారం ఒక లేఖ వ్రాశారు

చైనా సాయంతో నేపాల్లో పరిశ్రమల నిర్మాణం విరమణ

నేపాలీ వార్తాసంస్థ ప్రకటన

కాఠ్మాండు డిసెంబరు 14

చైనా సహాయంతో నేపాల్‌లో ఒకకాగితం ఫ్యాక్టరీని సిమెంటు ఫ్యాక్టరీని నిర్మించే పథకాన్ని ఇప్పుడు విరమించుకున్నట్లు అధికార వర్గాలవలన తెలిసిందని నేపాల్ వార్తాసంస్థ తెలిపింది సాంకేతిక, తదితర కారణాలవల్ల ఇది జరిగినది అని తెలిపింది

నిర్మాణ స్థలాలకు కార్మికులను చేర చేయడంలో విస్కలు ఉత్పత్తి అయ్యే సరకు ధరను బాగా పెంచవలసిన అవసరత ఏర్పడేటంతగా సాంకేతికకారణాలవల్లతుత్పత్తిపన్ను పెరిగేలా కనబడడమూ ఇందుకుగల కారణాలలో కొన్ని అని ఈ వార్తా సంస్థ తెలిపింది

ఈ పరిశ్రమల కొరకు కేటాయించిన సహాయాన్ని ఇతర ప్రాజెక్టులకు వినియోగించడం జరగవచ్చునని ఈ వార్తాసంస్థ తెలిపింది రోడ్లనిర్మాణం ఇరిగేషన్ మొదలయిన ప్రాజెక్టుల విషయంలో నేపాల్ ప్రభుత్వం ఆసక్తికలిగి ఉందని తెలిపింది

ప. జర్మనీ సోషలిస్టు పార్టీనాయకుని మరణం

బాన్ డిశంబరు 14

పశ్చిమ జర్మనీ సోషలిస్ట్ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు ఎరిక్ ఓలెన్‌హౌవర్ ఈ వేళ బాన్‌లో హాస్పిటల్‌లో కన్నుమూశారు. ఈయన వయసు 32 సంవత్సరాలు

ఏడెన్‌లో నిర్బంధాల రద్దుకై బిరాస తీర్మానం

బిరాస డిశంబరు 14

గత మంగళవారం ఏడెన్‌లో అత్యయిక పరిస్థితి ప్రకటించి నిర్బంధించిన ప్రజలను తక్షణమే విడుదల చేయాలంటూ బిరాస ధర్మకర్తృత్వ సంఘం గతరాత్రి ఒక అత్యవసర తీర్మానాన్ని ప్రతిపాదించింది

ఈ తీర్మానం ప్రతిపాదిస్తూ కూడదంటూ బ్రిటిష్ వెట్టో తీవ్రమైన అడ్డంకులను ఈ కమిటీ త్రోసివుంచింది

ఏడెన్‌లోని జాతీయ నాయకులను ప్రెసిడెంట్ యూనియన్ కార్యకర్తలను తక్షణమే విడుదల చేయడానికి వారి దేశంనుండి వెళ్ళగొట్టడాన్ని ఆపికట్టడానికి అత్యంత సమర్థవంతమైన చర్యగా తీసుకోవలసినదిగా ఈ తీర్మానంలో కోరాడు బ్రిటిష్ ఎత్తివిరి ఈ తీర్మానాన్ని ఒక పెద్ద స్టంట్ అని వర్ణిస్తూ దానిని అంతగా ఎట్టిపెడుకోనవసరం లేదన్నారు

ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన దేశాలు ఏడెన్‌లో అత్యంత క్లిష్టమైన, విషాదకరమైన పరిస్థితిని సృష్టించాయన్నారు

తీర్మానానికి అనుకూలంగా 42 దేశాలు వ్యతిరేకంగా 20 దేశాలు ఓటు చేశాయి 20 దేశాలు ఓటింగుకో పాల్గొనలేదు

నూతనీటు లోకల్ లైబ్రరీ అథారిటీ వార్షికోత్సవం కృష్ణా జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ చైర్మెన్ శ్రీ కలపాల సూర్యప్రకాశరావుగారిఅధ్యక్షతనుఈనెల7వతేదీనజరిగింది

భారత వైమానిక దళ ఉద్యోగికి కఠినశిక్ష

విదేశాలకు రహస్యాలను చేరవేసినందుకు

న్యూఢిల్లీ డిసెంబరు 14

విదేశాలకు, అధికార రహస్యాలను అందిస్తున్నారనే కారణంతో నెలాఖరు 3 వ తేదీన అరెస్టుచేయబడిన భారత వైమానికదళ ఉద్యోగి ప్రకాశనారాయణశర్మకు 14 సంవత్సరాల కఠినశిక్ష విధించబడింది

ఇతనిని సైనిక కోర్టు విచారించిందని, ఇతని నేరాలు రుజువయ్యాయని రక్షణ మంత్రిత్వశాఖ నేడొక ప్రకటనలో పేర్కొంది

భారత వైమానిక దళంలో సాంకేతిక విభాగంలో శ్రీ శర్మ ఉన్నతోద్యోగిగా వుండేవారు

వైమానిక దళం ప్రధానాధికారి ఈ కేసును దృఢీకరిస్తూ ఇతను కేజీ కాలాన్ని మామూలు జైలులోనే గడుపుతారని చెప్పారు

మరింత బెడిసిన కాంబోడియా, అమెరికా సంబంధాలు

నోమ్‌పెన్ డిసెంబరు 14

కాంబోడియా అమెరికా దేశాల మధ్య తగాదా మరింత విషమించినదనీ వీటి పరిణామంగా వాషింగ్టన్‌లో నిలచిన రాయబార నిబ్బందిని పూర్తిగా ఉపసంహరించుకుంటున్నామనీ, నేడొక్కడ కాంబోడియా ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది వాషింగ్టన్‌లోని కాంబోడియా రాయబారిని నిన్ననే వెనక్కు రప్పించారు అక్కడ ఒక దౌత్య ప్రతినిధి ఇతర సిబ్బందిమాత్రం ఉన్నారు

థాయిలాండ్ నియంత మార్షల్ తనరత్ చనిపోయినందుకు కాంబోడియాలో ఒక వారం రోజులు అనంద ఉత్సవాలు ప్రకటించడాన్ని అమెరికా విదేశాంగశాఖ విమర్శించినందుకు తమ రాయబారిని ఉపసంహరిస్తున్నట్లు నరోదమ్ సిహనౌక్ నిన్నప్రకటించారు

అయూబ్, సిరిమావోల సంభాషణలు ముగింపు

కొలంబో డిశంబరు 14

ప్రస్తుతం సింహళం పర్యటిస్తున్న పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సింహళ ప్రధాన మంత్రి శ్రీమతి సిరిమావో బండారనాయకేల మధ్య జరుగుతున్న సంభాషణలు నేడు ముగిసాయి

ఈరోజు ఒక గంటసేపు వీరిద్దరి మధ్య సంభాషణలు జరిగాయి వీటి అనంతరం సంయుక్త ప్రకటన వెలువడుతుంది రేపు పాయింట్రం అయూబ్‌ఖాన్ పాకిస్తాన్‌కుబయలు దేరిన తరువాత ఈ ప్రకటనను విడుదల చేస్తారు

నైరుతి ఆఫ్రికాపరిస్థితి భద్రతాసమితిపరిశీలన

బిరాస డిశంబరు 13

నైరుతి ఆఫ్రికాలోని క్లిష్ట పరిస్థితిని పరిశీలించవలసినదిగా భద్రతా సంఘాన్ని కోరడానికి బిరాస ధర్మకర్తృత్వ సంఘం 80-2 ఓట్లతో ఆమోదించింది

దక్షిణాఫ్రికా పోర్చుగల్ దేశాలు రెండూ ఈ తీర్మానాన్ని వ్యతిరేకించాయి

బ్రిటిష్ ప్రాన్సు స్పెయిన్లు ఓటింగులో పాల్గొనలేదు

ఈ పరిస్థితిని కేవలం భద్రతా సంఘం దృష్టికి మాత్రమే తీసుకరావాలన్న అమెరికా సవరణను తీర్మాన ప్రతిపాదకులు నిరాకరించినతరువాత అమెరికా తీర్మానానికి అనుకూలంగా ఓటువేసింది

పూర్వం నానాజాతి సమితి ధర్మకర్తృత్వం క్రింద నైరుతి ఆఫ్రికాలో దక్షిణాఫ్రికా పరిపాలన సాగిస్తూ వుండేది

అరబ్ రాజ్యాలకు ఉమ్మడి మార్కెట్

కైరో డిసెంబరు 14

అరబ్ ఉమ్మడిమార్కెట్టును నెలకొల్పుకోవాలన్న సూత్రాన్ని అరబ్‌లీగు ఆర్థిక సమితి పారర్యసంఘం నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

వచ్చే మంగళవారంనాడు యెమెన్ సంతకం పెట్టడంతో అరబ్ ఆర్థిక ఐక్య ఒప్పందానికి ఏడురాజ్యాలసంతకాలు పెట్ట నట్లు అవుతుంది

తెలుగు ఇంజనీరు ప్రతిభ

న్యూఢిల్లీ, డిసెంబరు 14

బెంగుళూరులోని హిందూస్థాన్ విమాన నిర్మాణ కేంద్రంలో సూపర్ వైజరుగా పనిచేస్తూవున్న శ్రీ డి టి వెంకటరెడ్డి అధ్రో విమానాల ఖుజన్ల భాగాలను హిందూస్థాన్ నిర్మాణ కేంద్రంలోనే మరమ్మతుచేసే పద్ధతిని కనుగొన్నందుకు ప్రభుత్వం రెండువేల రూపాయల నగదును బహూకరించింది ఇంతవరకూ ఈ విమాన ఖుజన్లను మరమ్మతులకు బ్రిటన్‌కు పంపేవారు

శ్రీ వెంకటరెడ్డి కనుగొన్న పథకం వల్ల ప్రభుత్వానికి ప్రతియేటా అరవై వేల రూపాయలు ఆదా తప్పింది

ఈ పద్ధతిని కనుగొన్నందుకు శ్రీ రెడ్డి 15 మాసాలు కృషిచేశారు దీనిని రోల్స్ రాయ్ కంపెనీ ధృవీకరించింది

కాంగ్రెస్‌లో జాతీయ మహాసభ విలీనీకరణ సమస్య

శ్రీనగర్, డిసెంబరు 14

కాశ్మీర్ జాతీయమహాసభను కాంగ్రెస్ సంస్థలో విలీనంచేసే సమస్య త్వరలో జరుగనున్న జాతీయమహాసభ వారిక సమావేశంలో ప్రముఖంగా చర్చింపబడగలదని భావిస్తున్నారు

ఈ విలీనీకరణ సమస్యపై మహాసభ వర్గాలలో తీవ్రమైన వాగ్వివాదాలు సాగుతున్నవి

తమ సంస్థలో యేర్పడిన తీవ్ర భేదాభిప్రాయాల దృష్ట్యా మహాసభ సభ్యులు వ్యక్తిగతంగా కాంగ్రెసులో చేరేటందుకు వీలుగా నియమావళిలో కొన్ని మార్పులు చేయవచ్చని అనుకుంటున్నారు

కాశ్మీర్ జాతీయ మహాసభ అధ్యక్షులు శ్రీ బక్షిగులాం మహమ్మద్ యిదివరకే కాంగ్రెసులో సభ్యత్వం కలిగి వున్నారు

ఈ వివాదాస్పదమైన సమస్యపై జరిగే చర్చలో తమకు తోడ్పడేటందుకు అఖిల భారత కాంగ్రెసు నాయకులు కొందరిని యీసారి జరిగేమహాసభకు ఆహ్వానించాలని నిర్ణయించారు

పౌర హక్కులకై ఉద్యమం

ఫెర్నాండెజ్ ప్రకటన

నాగపూర్ డిసెంబరు 13

దేశంలో పౌరస్వాతంత్ర్యహక్కుల పునరుద్ధరణ కొరకు త్వరలోనే తాను ఉద్యమాన్ని ప్రారంభించుతానని సోషలిస్టుపార్టీ మహారాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నేడిక్కడ పత్రికల వారికి తెలియ జేశారు

ఫెర్నాండెజ్ భారత రక్షణ చట్టంక్రింద ఎనిమిది నెలలపాటు డిటెన్షన్లో వుండి ఈ వేళ ఉదయమే విడుదలయ్యారు

రక్షణ చట్టాన్ని సవరించడానికి తన ఉద్యమం ఉద్దేశించబడిందన్నారు

తన ఉద్యమానికి ప్రాణి పదికగా అఖిల భారత పౌరస్వాతంత్ర్య హక్కుల మహాసభను వెంటనే జరపవలసిందిగా పౌరస్వాతంత్ర్య హక్కుల సంఘాన్ని తాను అభ్యర్థించి దలపెట్టానన్నారు

శ్రీ వి బర్వాన్ శ్రీ యస్ కె సన్యాల్ ఈ యిద్దరు కమ్యూనిస్టు లీడర్ యూనియన్ నాయకులను డిటెయిన్ చేయడానికి తన కేసు కారణంకనబడదనీ, అందు వలన వారిని వెంటనే విడుదల చేసేందుకు రాష్ట్రప్రభుత్వం చర్యలను తీసుకోగలదనే ఆశాభావాన్ని శ్రీ ఫెర్నాండెజ్ వెలిబుచ్చారు

మహారాష్ట్ర సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ దినకర్ రణ్‌దివే కారులో అయన యిక్కడ నుండి బొంబాయికి బయలుదేరి వెళ్ళారు

ఐరాస అసెంబ్లీ అధ్యక్ష స్థానం

పరుసగా ఏడు గ్రూపుల రాజ్యాలకు రావాలని ప్రతిపాదన

బిరాస డిసెంబరు 14

బిరాస జనరల్ అసెంబ్లీకి అధ్యక్షుణ్ణి వరుసక్రమంలో ఏడు గ్రూపులకు చెందిన దేశాల నుండి ఎన్నుకోవాలని పోలెండు జకోస్లోవేకియాలు నేడు బిరాస ప్రత్యేక రాజకీయకమిటీకి ఒక మాదనను చేశాయి

ఆ ఏడు గ్రూపు రాజ్యాల ప్రాంతాలనికి ఆఫ్రికా ఆసియా కూర్పు యూరప్ లాటిన్ అమెరికా ఎస్కిమ ఆసియా పశ్చిమ యూరప్ యితర దేశాలు

మాదనంగా స్వతంత్రం పొందిన దేశాలకు తగినంత ప్రాధాన్యత నిప్పడానికి ఉపాధ్యక్షుల సంఖ్యను పెంచాలని కోరుతూ 53 ఆఫ్రికా ఆసియా రాజ్యాలు ఒక మసాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించాయి ఆ తీర్మానానికి సవరణగానే పోలెండు జకోస్లోవేకియాలు తమ ప్రతిపాదన చేశాయి

బ్రిటిష్ కామన్‌వెల్తుకు ప్రత్యేకంగా ప్రాతినిధ్యం వుండాలనీ ఆ కామన్‌వెల్తులో ఎక్కువ దేశాలు త్వరలో 20 కాబోతున్నాయని న్యూజిలాండ్ ప్రతినిధి అన్నారు అలాగే భద్రతా సంఘంలో సభ్యత్వం 11 నుండి 13 వరకూ పెంచాలనికూడా ఆయన సూచించారు అయితే భద్రతాసంఘాన్ని పెంచడానికి వ్యతిరేకంగా తన వీటోను ఉపయోగించగలనని సోవియట్ తెలిపింది

గుడివాడ పంచాయతీ సమితిలోని పెదపింగాల గ్రామ మహిళామండలికి 11 వ తేదీన శ్రీమతి ఆర్వు మిల్లి కాశీవిశ్వేశ్వరీగారు ప్రారంభోత్సవము జరిపారు

గుడివాడ పంచాయతీ సమితిలోని వానపాముల గ్రామ హరిజనవాడలో నూతన ప్రాథమిక పాఠశాలకు 11 వ తేదీన గ్లాస్ డెపలప్‌మెంటు ఆఫీసరు శ్రీ కె వీరాంజనేయులుగారు ప్రారంభోత్సవము జరిపారు.

శాంతిసాధనమే ప్రధాన లక్ష్యమని అమెరికా అధ్యక్షుడు జాన్సన్

వాషింగ్టన్ డిసెంబరు 14

ఆయుధబలం ఆధారంపై నిరాయుధీకరణ సాధించడానికి అమెరికా కృషి చేస్తుందనీ అమెరికా అధ్యక్షుడు లిండన్ జాన్‌సన్ నిరాయుధీకరణపై తన ప్రధాన సలహాదార్లకు స్పష్టం చెప్పినట్లుగా అధికార వర్గాలవారు నేడిక్కడ వెల్లడించారు

అమెరికాను యెదుర్కొంటున్న సైనిక ఆర్థిక సాంఘికాది సమస్యలు తనకు తెలుసనీ అయితే తన ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం శాంతి సాధనమే కాగలదని అధ్యక్షులు పేర్కొన్నారు

ఆయుధాల అణుహాయిషీ సమస్యలపై ఇంటర్ - ఏజెన్సీ సంస్థల ప్రతినిధులతోనూ వైట్‌హౌస్ విదేశాంగ రక్షణశాఖ అధికారులతోనూ అధ్యక్షుడు జాన్‌సన్ సమావేశం జరిపినట్లు ఈ వర్గాలు తెలియజేశాయి

అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒప్పందంపై సంతకం చేయడం శెన్నెడీ పరిపాలనలో చిరకాలం జ్ఞాపకం ఉండుకోవలసిన అంశాలలో తెల్లా ప్రధానమైనదని తాను భావిస్తున్నట్లు జాన్‌సన్ ఈ ప్రతినిధులతో చెప్పారట.

అంతా కలసి మెలసి జీవించడమనే సమస్య నేడు ప్రపంచ ప్రజాసీకాన్ని ఎదుర్కొంటున్న బృహత్తరమైన సవాలు అని ఇతర సమస్యలన్నింటికంటే ఈ సమస్యకే తాను సమాధానం కనుగొనవలసి వ్రయత్నిస్తానని అయన అన్నారు

జాతీయ భద్రతా వ్యవహారాలపై అధ్యక్షునికి ప్రత్యేక అసిస్టెంట్ అయిన మెక్ జార్జ్ బుండి విదేశాంగశాఖ విధాన ప్లానింగ్ కమిటీ అధ్యక్షుడు వాల్టర్‌రోస్టో అయిదాల అణుహాయిషీ నిరాయుధీకరణ ఏజెన్సీ అధ్యక్షుడు విలియమ్ ఫాస్టర్-మొదలైన వారంతా ఈ సమావేశానికి హాజరయ్యారని ఈ వర్గాలవారు తెలియజేశారు

జవుళి యంత్రాల పరిశోధనాసంస్థ ఆవశ్యకత

ఉత్పత్తిదార్ల సమావేశంలో మనూభాయిషా వివరణ

బొంబాయి, డిసెంబరు 14

జవుళి మిల్లుల యంత్ర సామగ్రిని రూపొందించడానికి పరిశోధించడానికి భారత దేశంలో ఒక సంస్థను ప్రారంభించాలని అంతర్జాతీయ వ్యాపారమంత్రి శ్రీ మనూభాయిషా నేడిక్కడ సూచించారు.

జవుళియంత్రఉత్పత్తిదార్లఅసోసియేషన్ 64 వ సాంవత్సరిక సమావేశాన్ని ప్రారంభిస్తూ భారత దేశంలోని జవుళి యంత్ర పరిశ్రమను, సాంకేతిక రంగంలో వస్తున్న ఆధునిక మార్పులకు అనుగుణంగా రూపొందించడానికి యిలాంటి సంస్థ అత్యవసరమని శ్రీ షా చెప్పారు.

జవుళి యంత్ర ఉత్పత్తి పరిశ్రమ దిన దినాభివృద్ధిచెందుతున్నందుకు తాను సంతోషిస్తున్నానని ప్రస్తుతం ఇది ప్రతిసంవత్సరము 20 కోట్ల రూపాయలమేరకు యంత్రభాగాలను ఉత్పత్తిచేస్తూవుందని దేశంలోవున్నపాతమాలు మిల్లు పరిశ్రమను త్వరగా ఆధునికం చేయవలసిన అవసరం వుందని, దీనికి కోట్లాది రూపాయల జరీదుచేసే యంత్రపరికరాలు అవసరమనీ ఆయన అన్నారు

ఈ యంత్రాల ఉత్పత్తిదార్లు జవుళిపరిశ్రమ ప్రతినిధులు జవుళికమిషనర్‌తో చర్చలు జరిపి యంత్రపరిశోధన సమానా పథకాన్ని రూపొందించేందుకు కృషిచేయాలని చెప్పారు

ప్రస్తుత పారిశ్రామిక సంస్థ ఉత్పత్తిచేసిన యంత్ర పరికరాలను నింహళం, బర్మా థాయిలాండ్ పోలెండు దేశాలకు ఎగుమతి చేయడం జరిగింది తూర్పు పశ్చిమ ఆఫ్రికాలకు కూడా వీటి ఎగుమతికి అవకాశాలున్నాయని ఆయన చెప్పారు.

ఘన స్వాగతం

(1 వ పేజీ తరువాయి)

ఒకవారంరోజు బాంబాడు అ తరువాత మరొక నెలా మూడువారాలపాటు తక్కిన ఆఫ్రికా దేశాల్లో పర్యటిస్తారు

ట్యునీషియాలోని బిజెర్తాను ఫ్రెంచి సేనలు ఖాళీచేసిన సందర్భంగా జరిగిన ఉత్సవాల్లో పాల్గొనేందుకు వెళ్ళిన బర్గిబా రివల్లిక్ అధ్యక్షులు నాజర్ ఈనేళ కైరో తిరిగివస్తారు

అధ్యక్షభవనంలో ఈనేళ రాత్రి చౌ-ఎన్‌లై గౌరవార్థం గొప్ప విందు జరుగుతుంది

నాజర్ చౌ-ఎన్‌లైల మధ్య మొత్తం మూడుసార్లు సంభాషణలకు ఏర్పాటు జరిగింది ఈ సంభాషణలు అనివార్యం పాయింట్రం ప్రారంభమవుతాయి, మంగళ, గురువారాల్లో కొనసాగుతాయి

కైరో సమీపంలోని జగత్ప్రసిద్ధ పిరమిడ్‌లు మొదలైనవాటిని చౌ-ఎన్‌లై సందర్శిస్తారు

ప్రముఖపత్రిక అలెజిమారియా చౌఎన్‌లైకి సాంగతం చెబుతూ సంపాదకీయం రాసింది అనేక అంతర్జాతీయ సమస్యలపై చైనా, బర్మా అరబ్బు రిపబ్లిక్ ప్రభుత్వాల దృక్పథం భిన్నంగా ఉందన్న విషయాన్ని కూడా ఈ సంపాదకీయంలో ప్రస్తావించింది

వరకూ పెంచాలనికూడా ఆయన సూచించారు అయితే భద్రతాసంఘాన్ని పెంచడానికి వ్యతిరేకంగా తన వీటోను ఉపయోగించగలనని సోవియట్ తెలిపింది

గుడివాడ పంచాయతీ సమితిలోని పెదపింగాల గ్రామ మహిళామండలికి 11 వ తేదీన శ్రీమతి ఆర్వు మిల్లి కాశీవిశ్వేశ్వరీగారు ప్రారంభోత్సవము జరిపారు

భారత దేశంలో టెలివిజన్ : త్వరపడి విస్తృతపరిచేదిలేదని

ఢిల్లీ సభలో శ్రీ సిన్హా ప్రకటన

న్యూఢిల్లీ డిసెంబరు 14

భారత దేశంలో టెలివిజన్‌ను ఎక్కువగా విస్తృతపరిచే అవకాశాలను, త్వరపడి చేయటంలో ఉన్న ప్రమాదాల దృష్ట్యా నెమ్మదిగా ఎదిలించాల్సి వుంటుందని కేంద్ర సమాచార ప్రసార శాఖామంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా నేడిక్కడ ఒక సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు

మూడు రోజులపాటు జరిగే అకాశవాణి కేంద్రాల డైరెక్టర్ల మహాసభలో మాట్లాడుతూ శ్రీ సిన్హా యీ విషయం చెప్పారు

ప్రజాశ్రేయస్సు ప్రధానంగా దృష్టిలో పెట్టుకొని టెలివిజన్ విస్తృతపరిచే అవకాశాలను ఎదిలించాలన్నారు

ఈ ఎత్తుకాన్ని అమలు జరపటానికి ఎదిలపడి నన్ని వనరులను చూచుకోకుండా కొత్తగా అభివృద్ధి చెందుతున్న దేశాలు అమలు జరిపి, పొందిన అనుభవాల దృష్ట్యా యీ నిర్ణయానికి వచ్చామన్నారు

శాంతికాలపు కార్యక్రమాలనుండి అత్యవసరపరిస్థితి కార్యక్రమాలకు అకాశవాణి కార్యక్రమాలను మళ్ళించవలసిన గొప్పకృషికి డైరెక్టర్ జనరల్‌నూ, ఉద్యోగులనూ శ్రీ సిన్హా అభినందించారు అత్యవసరపరిస్థితుల దృష్ట్యా అకాశవాణి అభివృద్ధికి ఎక్కువ పనులు కలిగించటానికి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తోందని కూడా చెప్పారు

ఈ మధ్య జరిగిన కామన్‌వెల్తు అసియా దేశాల ప్రసార శాఖల మహాసభలలో కామన్‌వెల్తు ప్రసారకేంద్రం" ఏర్పాటుచేయాలని ముఖ్యమైన నిర్ణయంచేశారని ప్రాథమిక దశలో యీ కేంద్రానికి భారతదేశం సహాయం చేస్తుందనికూడా చెప్పారు

అసియా ప్రసార యూనియన్ ఏర్పాటు చేయాలని వచ్చిన సూచనను భారత ప్రభుత్వం ఆలోచిస్తోందని కూడా చెప్పారు.

ప్రసారం అనేది కష్టంతో కూడుకున్న కళ అనీ, సరియైన విద్యా, శిక్షణ చేసిన మంచి కార్యక్రమాలు తయారుచేయటంపాత్యంకాదనీ విదేశ సహాయ పథకాలక్రింద ఉన్నత ప్రత్యేక శిక్షణ యిచ్చే అవకాశాలను గురించి ఆలోచిస్తామని కూడా చెప్పారు.

అకాశవాణి అభివృద్ధికి వ్యక్తిత్వం కలిగినవటానికి డి.వి. సర్దార్‌పటేల్ చేసినకృషిని కొనియాడారు

ప్రజలకు సమాచారం తెలియజేయటానికి సూచన లివ్వటానికి, వినోదం కలిగించటానికి ప్రసారం ముఖ్యమైనదనీ, దేశంలో అన్ని రాష్ట్రాలలోనూ ప్రసార కేంద్రాలు ఏర్పాటు చేయటం వలన ప్రజలతో దగ్గర సంబంధాలు

ఈవారం ధరల సమీక్ష

విజయవాడ డిసెంబరు 13

వారసమీక్ష నెం 50/63 విజయవాడ మార్కెటింగు ఆఫీసరు నేడంద చేసిన ది 13-12-63 తో అంతమయ్యే వారములోని ధరల సమీక్ష

(ఒక క్వింటాల్ ధరలు ఒక క్వింటాల్ అగగా 100 కిలోగ్రాములు లేదా 220½ పౌనులు

వాతావరణం ఈ వారం వాన లేదు

మార్కెట్లు దిగుమతులు 1 విజయవాడ మార్కెట్‌కు క్రిందటివారపు నిల్వలు ఈవారపు దిగుమతులతోసహా ఉన్న 30 482 క్వింటాల్స్ బియ్యం 1 703 క్వింటాల్స్ కందులు 12 706 క్వింటాల్స్ మినుములు 12 372 క్వింటాల్స్ పెసలు 13 713 క్వింటాల్స్ శనగలలో ఈవారం 1ం 840 క్వింటాల్స్ బియ్యం, 980 క్వింటాల్ కందులు 2070 క్వింటాల్స్ మినుములు 3200 క్వింటాల్స్ పెసలు 4100 క్వింటాల్స్ శనగలు అమ్మకాగా వారాంతము నకు 14 642 క్వింటాల్ బియ్యం 723 క్వింటాల్స్ కందులు 9736 క్వింటాల్స్ మినుములు 9172 క్వింటాల్స్ పెసలు 9613 క్వింటాల్స్ శనగలుమిగిలియున్నవి తెనాలిమార్కెట్టుకు క్రిందటివారపు నిల్వలు ఈవారపు దిగుమతులతోసహా ఉన్న 12 711 క్వింటాల్స్ బియ్యం ఈవారం 2820 క్వింటాల్స్ బియ్యం అమ్మకాగా వారాంతమునకు 9891 క్వింటాల్స్ బియ్యం మిగిలియున్నది

ధరల సమీక్ష ధాన్యం విజయవాడలో నంబర్లు రు 1-00 పెరిగినది రెండవరకం తెనాలిలో రు 1 86 పాతరకం ద్వారపూడి పాతవి రు 3-30 కాకినాడలో పాతరకం రు 1-67, గుడివాడలో పాతరకం రు 1-00 పెరిగినది.

మిల్లుబియ్యం: మొదటిరకం విజయవాడలో రు. 1-00 గుంటూరులో రు 1-36 చిత్తూరులో రు 1-59 బందరులో రు 1-60 పెరిగినది పార్వతీపురంలో రు. 1 72 తగ్గినది

రెండవరకం: విజయవాడలో పాతరకం రు 1-11 ద్వారపూడిలో పాతరకం రు 3-00 కాకినాడలో పాతరకం రు 2-68 బందరులో పాతరకం రు 1-36 పెరిగినది తెనాలిలో రు 1-32 కాకినాడలో రు 1-17 పార్వతీపురంలో రు 1-15, నర్సాపురంలో పాతవి రు 1-00 తగినది

నార కలకత్తాలో అస్సాం బాటం రకం రు 1 84 తగ్గినది మొదటిరకం అమదాల వలసలో రు 1-60 తగ్గినది. రెండవరకం విజయనగరంలో రు 2-68 అమదాలవలసలో రు 1-00 తగ్గినది మూడవరకం విజయనగరంలో రు 1-34, అమదాలవలసలో రు 1-33 తగ్గినది

వేరుశనగకాయలు - విజయవాడలో రు 1-00, కడపలో రు 1-43 అనంతపురంలో రు 1-00 నర్సరావుపేటలో రు 1-40 పెరిగినది చిత్తూరులో రు 3-30 గుంటూరులో రు 2-00 తగ్గినది పప్పు విజయవాడలో రు 1 25 నంద్యాలలో రు 2-50 ఆదోనిలో రు 5-00 అనంతపురంలో రు 3-17 పెరిగినది నూనె విజయవాడలో రు 8-50 గుంటూరులో రు 5-50 నంద్యాలలో రు 9-50 ఆదోనిలో రు 3-60 అనంతపురంలో రు 2-00 అమదాలవలసలో రు 2-23, తెనాలిలో రు 2-50 పెరిగినది.

అపరాలు - కందులు విజయవాడలో రు 1-00, రాజమండ్రిలో రు 1-50 అమదాలవలసలో రు 4-29 పెరిగినది మినుములు అమదాలవలసలో రు 2-64 పార్వతీపురంలో రు 3-71 పెరిగినది, గుంటూరులో రు 1-00 తగినది పెసలు విజయవాడలో రు 3-00 గుంటూరులో రు 4-00 రాజమండ్రిలో రు 2-00 అమదాలవలసలో రు 4-34 పార్వతీపురంలో రు 2-22 తగినది శనగలు అమదాలవలసలో 4-35 పెరిగినది గుంటూరులో 3-00 తగినది

పసుపుకొమ్ములు: దుగ్గిరాలలో రు 5-00 పెరిగినది దుంపలు దుగ్గిరాలలో రు 8-50 పెరిగింది

వచ్చిమిర్చి లావు ఏలూరులో రు 8 తగినది. ఎస్సం విజయవాడలో రు 2-50 ఏలూరు రు 3 పెరిగినది

బెల్లం: మొదటిరకం అనకాపల్లిలో రు 9 పెరిగినది రెండవరకం: అనకాపల్లిలో రు 12-40, బాందుపురంలో రు 1 పెరిగినది. మూడవరకం అనకాపల్లిలో రు 10-80 చిత్తూరులో 13-15 పెరిగినది

నిమ్మపండ్లు విజయవాడలో పెద్ద వి రు 6, చిన్నవి రు 3 లు పెరిగినది

ఉల్లిపాయలు బళ్ళారి తాడేపల్లిగూడెంలో రు 2-50 పెరిగినది కడపలో రు 2 95 తగ్గినది నాటు తాడేపల్లిగూడెంలో రు 2-50 పెరిగినది

కొబ్బరి విజయవాడలో పెద్ద వి రు 6, చిన్నవి రు 3 లు పెరిగినది

ఉల్లిపాయలు బళ్ళారి తాడేపల్లిగూడెంలో రు 2-50 పెరిగినది కడపలో రు 2 95 తగ్గినది నాటు తాడేపల్లిగూడెంలో రు 2-50 పెరిగినది

కొబ్బరికాయలు కొత్తవి పాలకొల్లులో 3-00 విజయవాడలో రు 5 00 పెరిగినది పాతవి రాజమండ్రిలో రు 10-00 పాలకొల్లులో రు 5-00 పెరిగినది

మిల్లు అద్దెకు ఇవ్వబడును

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా తేలప్రోలు గ్రామంలోని 40-44 హార్డ్సువరుగల రజిస్టర్ ఆయిలు ఇంజనుగలిగి 2½ కోసు సహరేటరు నాలు వెలిచేటట్టుతో ఈ సంవత్సరమే రీమోడలు చేయబడి శ్రీ రామా రైసు మిల్లును రెండు లేక మూడు సంవత్సరములకు అద్దెకు యివ్వబడును కావలసినవారు నేరుగావచ్చి మేనేజరుగారితో మాట్లాడి వెబిల్ చెసుకోవచ్చును

వింత వెంకటరెడ్డి
మేనేజరు - 14-12-63

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా గన్నవరంతాలూకా తేలప్రోలు గ్రామ పంచాయతీలో ఈ దిగువ పేర్కొనబడిన పనులకు రిజిస్టర్డు కంట్రాక్టర్లవద్దనుండి సీలు వేసిన టెండర్లు ది 24-12-63 సాయంత్రము గం 4-00ల వరకు స్వీకరించి అదేరోజు సాయంత్రం గం 4-30 లకు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారిచే హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువ బడును మిగిలా వివరములు ఆఫీసు పని చేయు వేళలందు తెలుసుకొన వచ్చును

(1) పని వివరము పంచాయతీ ఆఫీసు బిల్డింగు రిపేరు చేయుట - ఎస్టిమేటు: రు 5000/- డిపాజిట్టు రు 200/-

(2) పని వివరము మార్కెట్టు బిల్డింగు కట్టుట - ఎస్టిమేటు రు 10000/ డిపాజిట్టు రు. 500/-

(సం) గుంటక పుల్లారెడ్డి,
ప్రెసిడెంటు & ఇన్‌చార్జి ఇ ఓ
తేలప్రోలు 13-12 63

నడుం నొప్పిని పోగొట్టుకోండి ఇదిగో

అమృతాంజనము

అమృతాంజన్‌లో శమనాన్ని కలిగించే 10 రకాల ఔషధాలు ఉన్నాయి అతి శీఘ్రంగా అమోఘంగా నివారణను కలిగిస్తుంది ఏ కొంచెమో అవసరముంటుంది కాబట్టి ఒక సీసా నెలల తరబడి వస్తుంది 70 ఏళ్ళ పేరు ఎన్న నమ్మకమైన అమృతాంజన్ కండల నొప్పులకు తలనొప్పికి గుండె జబుజబుకు ఇతర బాధలకు జబుజబులకు నొప్పులకు అమోఘమైనది

గాలి మార్పు నిత్యజీవితపు ఆపత్రయాలు నొప్పులు జబుజబులు ఇతర బాధలు కలిగిస్తాయి ఎప్పుడూ ఇంట్లో ఒక అమృతాంజన్ సీసా ఉంచుకోండి

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు

అమృతాంజన్ క్రొత్తగా అట్టపెట్టెలో వస్తుంది మోసం చేయడానికి వీలులేకుండా సీసా 'అలు' కాపుతో సీలు చేయబడి ఉంటుంది

అమృతాంజన్ లిమిటెడ్
బొంబాయి, కలకత్తా, ఢిల్లీ

రేడియో

మంగళవారం, డిసెంబరు 17
శక 1885 మార్గశిర 26

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-40 అం వా 6-45 భక్తిరంజని రామదాస్ కీర్తనలు 6-55 సూక్తిముక్తావళి 7-00 తె వా 7-15 దక్షిణ రంగం 7-30 జడే గులాం అలీఖాన్ 8-00 అం వా 8-15 దేశభక్తి గేయాలు 8-30 ఎం డి ఖాసింహెబ్ క్లారినెట్ 9-00 సమాప్తి

మధ్యాహ్నం 11-30 రాష్ట్రగానం 11-40 హై రిలే 12-10 భారతదేశం - చైనాభూతం 12-20 గానసుధ 12 30 హై రి 1-00 స్త్రీలకార్యక్రమం 1-30 లలితసంగీతం 1-40 బాలా వా 1-50 తె వా 2-00 సమాప్తి

సాయంత్రం 6 00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం వా 6-10 నేటి విశేషం 6 20 గ్రామస్థుల రేడియోగా 7-00 తె వా 7 15 గ్రామస్థులకు 7 30 సాహిత్య కార్యక్రమం 7-45 హై రిలే 8-00 పాండవస్వయంవరం 8-30 ఉభయకుశలోపరి శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-40 సిల్మ్ సంగీతం 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం వా 9-10 ఇండియా అండ్ ది డ్రాగన్ 9-25 లలిత సంగీతం 9 30 ఆంగ్ల ప్రసంగం మురార్జీ దేశాయ్ 10-00 క్లారినెట్ 10-30 అం వా 10-35 వాతావరణసూచన సమాప్తి- జన గణ మన

హైద్రాబాద్ - ఎ

405 4 మీ (740 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ 6-40 అం వా: 6-45 వి రిలే 6 55 సూక్తిముక్తావళి 7-00 తె వా 7-15 ఈ మాసపు పాట 7-20 సంగీత శిక్షణ - బాందీ 7 30 సుగమ సంగీతం 7-45 రాగ మంజరి 8 00 అం వా 8-15 వి రిలే 8-30 వి వలె: 8-00 సమాప్తి

మధ్యాహ్నం: 11-10 ఉ॥ పాఠశాలలకు - దుర్యోధనుడు రూపకం 12-10 ఉ॥ పాఠశాలలకు - ఉర్దూ 12-30 కార్మికులకు- సహకారోద్యమం - ప్రసంగము 1-00 వి రిలే 1-30 వాద్యగోష్ఠి నియమవిద్యార్థులు 1-40 బాలా వా 1-50 తె వా: 2 00 హైదరాబాదు వలె 2 10 ఉ వా 2-30 సమాప్తి

సాయంత్రం: 6 00 స్థానిక ప్రకటనలు 6 05 ప్రాం వా 6 15 ప్రస్తుతాంశం 6-20 సుగమ సంగీత 6-30 నగర వాణి 7 00 తె వా 7 15 కన్నడ శ్రోతలకు 7-30 హైదరాబాదు వలె 7 45 రేడియో వార్తావాహిని 8-00 మీరు కోరిన పాటలు 8-30 వయోలిన్ 8-55 ప్రస్తుతాంశం 9 00 అం వా 9 15 ఉ వా 9 30 పటేల్ మెమోరియల్ లెక్చర్స్ - మురార్జీ దేశాయ్ - ఢిల్లీ రిలే 10-00 వేణువు 10-30 అం వా: 10 35 వాతావరణసూచన, సమాప్తి - జన గణ మన

హైదరాబాద్ - బి

కడప

202 1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322 6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 గంటల నుండి రాత్రి 9-30 గంటల వరకు (హైదరాబాద్ మాత్రమే)

69 42 మి (3305 కిలోసై)

ఉదయం: 6 30 హై ఎ. వలె: 7 45 సమాప్తి

60 12 మీ (4980 కిలోసై)

8 00 హై ఎ వలె 9 00 సమాప్తి

42 02 మి (7140 కిలోసై)

మధ్యాహ్నం: 11-40 హై ఎ వలె 12-10 గాత్రకచందం 12-30 హై ఎ వలె 2-00 వాతావరణసూచన - వయోలిన్ 2-30 సమాప్తి

60 12 మీ (4990 కిలోసై)

సాయంత్రం 6 00 హై ఎ వలె 6 20 గ్రామస్థులకు 7 00 తె వా 7 10 గ్రామస్థులకు 7-30 వి రిలే: 7-45 హై ఎ వలె 9 15 ఇండియా అండ్ ది డ్రాగన్ 9-20 విరామ సంగీతం 9-30 హై ఎ వలె 10-00 ఎం ఎల్ వసంతకుమారి 10 30 వాతావరణ సూచన సమాప్తి - జన గణ మన

మద్రాస్ - బి

211 3 మీ (1420 కిలోసై)

60 98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం వా 6 45 మంగళ గానం 7 00 తె వా 7-15 సంగీతమంజరి 7-30 ఇరైపణ్ణం 8-00 అం వా 8 10 సమాప్తి

211 3 మీ (1420 కిలోసై)

41 90 మీ (7160 కిలోసై)

మధ్యాహ్నం 12-00 కార్మికులకు 12-30 సమాప్తి

1-00 కదంబం 1-30 అం వా: 1 40 గీతమంజరి 1 50 తె వా: 2-00 సమాప్తి

211 3 మీ (1420 కిలోసై)

60 98 మీ (4920 కిలోసై)

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం 6-00 అం వా 6-05 ప్రాంతీయ తెయిగిగా 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6 35 ఆర్ సావిత్రి 7-00 తె వా 7-15 వయోలిన్ ప్రయుగ నిలయ ఎద్దాం ఎలు 7-30 ప్రసంగం - (తమిళం) 7-40 తీపువచ్చినవె 8-00 ప్రస్తుతాంశం 8-00 అం వా 8-15 ఇండియా అండ్ ది డ్రాగన్ 9-30 మురార్జీ దేశాయ్ ప్రసంగం - ఢిల్లీ 10 00 సంగీతాస్వరం 10-30 అం వా 10-35 ప్రసార సమాప్తి-జన గణ మన

గయ విద్యార్థుల కొట్లాట

విద్యా సంస్థలపద్ద పోలీసు కాపలా

గయ డిశంబరు 13

పట్టణంలోని విద్యా సంస్థలవద్ద పోలీసు దళాలను నేడు కావలా పెట్టాయి నిన్న కాలేజి విద్యార్థులలో ఇవు గ్రూపులమధ్య కొట్లాటలలో ఇంజనీరింగ్ స్కూలుకుచెందిన విద్యార్థి కత్తితోపొడిచారు మరొక విద్యార్థిపై దౌర్జన్యం జరిగింది.

గాయపడ్డవారిని ఆస్పత్రులో చేర్చారు వారి ఎడిస్థితి ప్రమాదకరంగావున్నట్లు తెలుస్తున్నది.

ఈ నెలలో జపాన్ రాజధాని టోకియోలో జరిగే రేడియో టెలివిజన్ కార్యక్రమాలలో అలిండియా రేడియో పాల్గొంటుంది

కృపలానీ ఆధ్వర్యానయు. పి. లో మితవాద శక్తుల గూడుపురాణి

వీటితో కాంగ్రెస్‌లోని గుప్తా వర్గం మిలాఖత్

లక్నో డిసెంబరు 14

మితవాద అభివృద్ధి నిరోధక శక్తుల కూటమి అధినాయకుడూ భగ్న హృదయుడు అయిన ఆచార్య జె బి కృపలానీ ఇటీవల జబ్బుసుండి కోలుకొన్న మీదట, ప్రధాని నెహ్రూపైనా ఆయన అవలంబిస్తున్న విధానాలపైనా దాడి ఉధృతం చేయడం కోసం ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన తన సతీమణి అధికార భవనాన్ని తన కేంద్ర కార్యాలయంగా ఏర్పాటు చేసుకొన్నారు

ఆయన స్థానిక రాష్ట్ర కాంగ్రెస్ నాయకులనూ శాసనసభ్యులనూ పి యస్ పి జన సంఘం పార్టీలలోగల తనఅభిమానులనువ్యక్తిగతంగా శ్రీమతి సుచేతా నివాసభవనానికి పిలిపించి వారినందరిని ఒకతాటిపైకి తేవడం కోసం వారితో మంతనాలు సాగిస్తున్నారు

అమ్రోహా ఉపఎన్నికలో తనకు సహాయపడిన కాంగ్రెస్ వాదులను ప్రత్యేకంగా పిలిపించి వారితో మంతనాలు సాగించారు

శ్రీ పి బి గుప్తాఅనుచరులకు నైద్ధాంతికంగానూ అసలైన నాయకుడుగానూ ఆయన తయారయ్యాడు కాంగ్రెసు హైకమాండుకు ఢీ కొనే విషయంలో చేబట్టవలసిన వైఖరిపై గుప్తా ముఖాన నడుపుతూ వుండటమేకాక కాంగ్రెస్ వార్డమెంటరీపార్టీకు శ్రీమతిసుచేతా ఇవ్వవలసినసమాధానాలను అన్నింటిని ఆయనే తయారుచేస్తున్నారుకూడా

కొలదికాలం క్రితం ఉత్తరప్రదేశ్ శాసన మండలిలో పి యస్ పి నాయకుడు శ్రీ ఎ యస్ పరీదీ శ్రీమతి సుచేతా కృపలానీని రాష్ట్ర రాజధాని ప్రజలకు పరిచయం చేసే మిషపై లక్నోలో ఆమెకు బ్రహ్మాండమైన విందును ఏర్పాటుచేయడం లక్నో ప్రజలు ఆశ్చర్యం గొల్పింది

పి ఎ యస్ పి నాయకుడుకూడా ఇంతకుముందెన్నడూ కాంగ్రెస్‌ముఖ్యమంత్రిని ప్రజలకు పరిచయం చేసేనిమిత్తం అలాంటి ప్రదర్శనం ఏర్పాటు చేయలేదు చివరకు సంపూర్ణానంద్ మంత్రివర్గ హయాంలో పి యస్ పి లో సంపూర్ణానంద్ క్రీనీడగా పరిగణింపబడిన శ్రీ త్రిలోక్‌సింగ్ (ఆనాడు ఉత్తరప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు) కాలంలో సైతం అలాంటి ఇంద్రజాల ప్రదర్శనం ఏర్పాటు చెయబడలేదు

ఏదైనా రాష్ట్రంలో తన అనుచరులతో కొత్త ఐక్యసంఘటనను సమీకృతం చేయడం కోసం ఆయన ఈ విందు నేర్పాటు చేసినట్లు అటుపిమ్మట తెలియవచ్చింది

శ్రీ పరీదీ దీర్ఘకాలం నుంచి ఆచార్య కృపలానీకి బంటుగా వున్నవిషయం తెలిసిందే పురిటిలోనే సంధికొట్టిన లక్నో సోషలిస్టు సమైక్యతా మహాసభలో ఐక్యసంఘటన ఏర్పాటు చేయడానికి ఆచార్య కృపలానీ రూపొందించిన ఎనిమిదంశాల పథకాన్ని ఆయన ప్రతిపాదించారు అమ్రోహా ఉప ఎన్నికలో శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీంకు వ్యతిరేకంగా నిల్చిన కృపలానీకి ముస్లిం ప్రజల ఆధ్యాత్మిక శక్తిని మద్దతును కొనివేయడం కోసం శ్రీ పరీదీ అమ్రోహాకు వెళ్ళారు దేహారోగ్యంతోపాటు రాజకీయ స్వాస్థ్యం చేకూర్చడంకోసం ఆయన శ్రీ కృపలానీని ఇటీవల లక్నోకు వెంటబెట్టుకొని వెళ్ళారు

ఇప్పుడీయన ఈపార్టీలో ఆచార్యకృపలానీ బంట్లనూ ఆయన అనుసరించే జాతీయ వ్యతిరేక విధానాలను బలపరిచే వారినికూడా గట్టుకున్నారు శ్రీమతి సుచేతాతోపాటు శ్రీ బి గుప్తా ఆయన అనుచరులు ఉండనే ఉన్నారు అలాగే జనసంఘంవారు పి యస్ పి లో కృపలానీకి అనుకూలవాదులు తదన్యులు అనేకులుండిఉండనే వున్నారు

ఇక ఆచార్య కృపలానీకూడా గొప్పరైతు కాంపిలాగా గొప్పరైతు గుర్తులుపెట్టుకుంటూ మందను లెక్కిస్తున్నట్లూ ఉండనే వున్నారు

ఆచార్య కృపలానీ తనసతి శ్రీమతి సుచేతాతో కలసి పుండటాన్ని ఎవరూ అభ్యంతర పెట్టరు అయితే ఆమె అధికారనివాస భవనాన్ని తన దుకుణంగా కొనసాగించడానికి నిర్భీతిగా వినియోగించుకొనడమే అభ్యంతరకరమైన విషయం

శ్రీ కృపలాని సాగిస్తున్న ఉద్యమం తొలి ఎదిరాలనివ్వడంకూడా ప్రారంభించింది అభివృద్ధి నిరోధక మితవాద జనసంఘశక్తుల అనుచరులైన గుప్తా ముఖా రాష్ట్రంలో అప్పుడే సోషలిస్టు విధానంపై కమ్యూనిస్టు పార్టీపై వ్యతిరేకోద్యమం ప్రారంభించారు

చైనాను కమ్యూనిస్టుపార్టీని ఎదుర్కోవాలనే మిషపై శ్రీ పి బి గుప్తా ఆయన బంటు శ్రీ బార్కీదాస్‌లిద్దరూ తాము పాల్గొన్న ప్రతి సమావేశంలోనూ సోషలిజాన్ని సోషలిస్టు సిద్ధాంతాన్ని ఎడాపెడా విమర్శిస్తున్నారు

కామరాజ్ ఎమకం ద్రోహి ఎదవి భ్రష్టుడైన తరువాత శ్రీ గుప్తా గత మూడు నెలలనుంచి ఈ విమర్శ చెస్తున్నారు

ఈ ఉదాహరణ మరొక ప్రధాన నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ విద్యుచ్ఛక్తి సమాచారశాఖ మంత్రి అయిన శ్రీ కాంతి ప్రసన్నశర్మ ఈ ఇద్దరి కంటె ఒకడుగు ముందుకువేశారు సోషలిస్టు సిద్ధాంతంపై దుమ్మెత్తిపోయడం తమతో చేతులు కలిపే పత్రికలకు ప్రభుత్వ అడ్వర్టైజ్‌మెంట్లను విశేషంగా ఇవ్వడానికి సంసిద్ధుల చూపారు

ఈ ఉద్యమాన్ని నడపడం కోసం ఆయన ఈనెల 4 న లెజ్రోహాలో 50 మంది పత్రికా సంపాదకులు విలేకరుల అత్యవసర సమావేశం జరిపారు పత్రికలవారికి కాల్లపై లెజ్రోహాకు పెంటబెట్టుకు రావలసిందిగా ఎర్రాల్ టెల్రా-పర్సాల్ ఫమోసీ ఉల్లర్ బరేలీ సహారన్‌పూర్ బిజ్నోర్ జిల్లాల మేజిస్ట్రేట్లకు ఆయన లేఖలు పంపారు.

రాష్ట్ర ప్రభుత్వ సమాచారశాఖ డైరెక్టర్ అసిస్టెంట్ డైరెక్టర్లతోపాటు ఆ శాఖ సాధన సంపత్తినంతటినీ ఈ సోషలిస్టు వ్యతిరేకమహా సమాచారశాఖోద్యోగుల ద్వారా పత్రికా సంపాదకులకు తదితరులకు అటుఇమ్మటలెలియచేయబడ్డాయి! ఈఉద్యోగులు ఒకరు ఒకానొక పత్రికనుపరిశీలనచేసి నేనుపేద్దైనానికి వ్యాపార ప్రకటననువేలా యివ్వగలను కమ్యూనిజానికి వ్యతిరేకంవార్తలేదు అలాంటి వార్తలను ప్రచురించండి అందుకు ప్రతిగామేమీకు సహాయం చెస్తాంఅని ఆ పత్రికా సంపాదకునితోచెప్పారు

శ్రీ పి బి గుప్తా తాను ప్రసంగించిన సభలలో సోషలిస్టు దేశాలలో మూకుమ్మడిగా ప్రజలను ఊచకోత కోస్తారని ప్రజల రక్తపు ఏరులలో స్వేచ్ఛసుపాతి పెడతారని ప్రజలను భయభ్రాంతులుగా చేసే కట్టుకథలుచెబుతున్నారు అలాంటి కట్టుకథలను పత్రికలలో ప్రకటించాలని శ్రీ శర్మ కోరతారు

సమావేశంలో అనేక మంది పాత్రికేయులు ప్రజలు అసహిస్తున్న ఇబ్బందులను పేర్కొంటూ అత్యవసర పరిస్థితి పేరుతో ప్రజలు ఎంతకాలం ఈ సమస్యలపై మౌనవ్రతం పాటిస్తూ ఉండగలరని సమాచారశాఖ ఉప మంత్రిని ప్రశ్నించారు

దానికి శ్రీ శర్మ నుండి జవాబివ్వకుండా దాటవేశారు లేదు సైగా ఈ సమావేశంలో జరిగినవర్చలకు సంబంధించిన సమాచారాన్ని ఇరుపక్షాలైన పత్రికలకు ఎక్కువీయరాదని ఆయనఎత్తికా ప్రతినిధులను కోరారు

అద్యతన భావిలో ఇదే సమాధానాపైఇలాంటి ప్రాంతీయ మహాసభలు మరికొన్ని జరుగుతాయని తెలుస్తోంది

(న్యూఏజ్, డిసెంబరు 14)

శాంతి, అభ్యుదయాలతో విలసిల్లే ప్రపంచ నిర్మాణం

శాస్త్రవేత్తల కృషికి లక్ష్యంగా పుండాలని ప్రధాని నెహ్రూ ఉద్బోధ

జైపూర్ డిసెంబర్ 13

శాంతి అభ్యుదయం మైత్రీపూర్వక సంబంధాలు విలసిల్లే ప్రపంచ నిర్మాణం కోసం కృషి చేయాలని ప్రధానినెహ్రూ నిన్న యిక్కడ శాస్త్రవేత్తలను ఉద్బోధించారు

14 రోజులుగా యిక్కడ జరుగుతున్న అంతర్జాతీయ శాస్త్రవేత్తల మహాసభ ముగిసే సందర్భంలో ఆయన యీ ప్రసంగం చేశారు

కాస్మిక్ కిరణాల పరిశోధనలు జరుపుతున్న శాస్త్రవేత్తలు అనేక దేశాలనుండి వచ్చినవారు 100 మందికిపైగా యీ సభలో పాల్గొన్నారు.

రాజకీయ వివాదాలకు అతీతంగా యీ రకమైన అంతర్జాతీయ సభలలో మైత్రీపూర్వకమైన వాతావరణంలో వివిధదేశాలశాస్త్రవేత్తలు కలుసుకోవడం చాలా ప్రయోజనకరమనీ తద్వారా విజ్ఞానశాస్త్ర అభివృద్ధికి యితర రంగాలలో గూడా పరస్పర సహకారానికి చక్కని ప్రాతిపదిక యేర్పడుతుందని ఆయన అన్నారు

వైజ్ఞానిక రంగంలో వారి కృషి రాజకీయ రంగంపైగూడా ప్రసరించి పత్నలితాల నివ్వగలదని ఆయన అన్నారు

శాస్త్రవేత్తలు ప్రాకృతికశక్తులను అధ్యయనం చేస్తూ వాటిని భవిష్యత్తులో ప్రయోజనకరమైన ప్రయోజనాలకు అనుగుణంగా మలచడానికి కృషి చేస్తుంటారని రాజకీయవేత్తలు అందుకు భిన్నంగా ప్రస్తుత సమస్యలతోనే సతమతమౌతూ భవిష్యత్తుపట్ల భయాందోళనల మధ్య జీవిస్తుంటారని ఆయన వివరించారు

బరాస అధ్వర్యాన అనేక రంగాలలో సహకార కృషి సాగుతూందనీ యిది బాగా అభివృద్ధి చెందితే సాధారణంగా అనుదినం వేధిస్తున్న అనేక రకాల భయాందోళనలు నివారణ కాగలవన్నారు

భారతదేశం ప్రపంచ శాంతి పంథాలో అనుసరిస్తున్నదని చెబుతూ మానవాళి మనుగడకు యింతకు మినహా మరో మార్గం లేదన్నారు

ప్రణాళికల ప్రస్తావన

మనదేశంలో తృతీయప్రణాళిక మధ్యంతర సమీక్షను ప్రస్తావించి అనేకపొరపాట్లుజరిగినా విఫలతలు ఎదురైనా భారత దేశం అభివృద్ధి పథాన్నే పయనిస్తున్నదని ఆయన అన్నారు

స్వాతంత్ర్యం పొందేనాటికి దేశంలో నీర్వడిపుండిన నిస్తబ్దత తొలగించి ఎగటం స్వయంగా ఒక పెద్ద విజయమని ఆయన అన్నారు

జయపూర్ నగర నిర్మాత కీ॥ శే॥ మహారాజా జైసింగ్ స్వయంగా ఒక సుప్రసిద్ధుడైన జ్యోతిశ్శాస్త్రజ్ఞుడనీ ఆయన యీ రంగంలో అపారమైన కృషిచేశారనీ ఆయన నిర్మించిన జైపూర్ మహానగరంలో యీ మహాసభ జరగడం సముచితంగావుందని ప్రధాని చెప్పారు

కీన్యా - భారత్‌ల మధ్య దౌత్య సంబంధాల ఏర్పాటు

నైరోబి, డిసెంబరు 15

నూతనంగా స్వతంత్రం పొందిన కీన్యా భారతదేశంతో హైకమిషనర్ స్థాయిలో దౌత్య సంబంధాల నేర్పాటు చేసుకోవాలని నేడు నిర్ణయించింది

కీన్యా ప్రధానైనా సోవియట్ యూనియన్‌లతో కూడా రాయబారుల స్థాయి సంబంధాల నేర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు గూడా యీరోజు అధికార ప్రకటన వెలువడింది

కీన్యాలోని భారతీయులు

ఇందిరా గాంధీ హితవు

నైరోబీ డిసెంబరు 14

కీన్యా పౌరసత్వాన్ని స్వీకరించి కీన్యా అభివృద్ధికి సహకరించడం అవసరమనీ కీన్యాలో నివసించుతున్న భారతీయులకు శ్రీమతి ఇందిరా గాంధీ సలహాయిచ్చారు

నైరోబీలోని భారతీయ సంఘంవారు ఏర్పాటుచేసిన సమావేశంలో శ్రీమతి ఇందిరా గాంధీ మాట్లాడుతూ ఆఫ్రో ప్రజలతో కలసి భారతీయులు సౌఖ్యప్రదమైన భవిష్యత్తును నిర్మించుకోవాలనికోరారు.

పాలస్తీనా విముక్తి ప్రాధాన్యం

బిజర్టా విముక్తి సందర్భంగా అరబ్ నాయకుల ప్రసంగాలు

బిజెర్టా(ట్యునీషియా) డిసెంబరు 13

బిజర్టా స్థావరాన్ని ఫ్రెంచివారు ఖాళీ చేసిన సందర్భంగా జరిగిన ఉత్సవాలలో అధ్యక్షుడు నాజర్ మాట్లాడుతూ పాలస్తీనా విముక్తి ప్రాధాన్యతను వివరించారు.

మనం బలంగా వుండాలన్నది పాలస్తీనా అభీష్టం మనం అరబ్ జాతీయతత్వాన్ని కాపాడుకోవాలి మనను విడదీయాలని వలసప్రభువులు స్వప్నించే అవకాశాలను అధిగమించాలి అని ఆయన అన్నారు

ట్యునీషియా అధ్యక్షుడు బోర్గిబా ఆల్జీరియా అధ్యక్షుడు బెన్‌బెల్లా నాజర్‌ను విమాత్రయంతో కలుసుకున్నారు బైనా ప్రధానికి స్వాగతం ఇచ్చెందుకు నాజర్ రేపు ఉదయం కైరో వెళుతున్నారు

అధ్యక్షుడు నాజర్‌కు ప్రజలు బ్రహ్మాండమైన స్వాగతం చెప్పారు

పాలస్తీనా స్వాతంత్ర్యం పొందనంతవరకు అరబ్బులు స్వతంత్రులని భావించుకొనడానికి వీలులేదని నాజర్ అన్నారు

ఆల్జీరియా అధ్యక్షుడు బెన్‌బెల్లా ప్రసంగించుతూ పాలస్తీనా ఇతరుల ఆక్రమణలో వున్నన్ని నాళ్ళు ఆత్మ గౌరవం గల అరబ్ ఎవరూ తల ఎత్తుకొని మాట్లాడలేదని అన్నారు

మొరాకో రాజ్యాధినేతలుతమ ప్రసంగాలలో బలమైన స్నేహం అన్న భావాలకు ప్రాధాన్యత ఇచ్చారు

చిలకలూరిపేట శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ గ్రంథాలయమునకు సుమారు 10 వేల రూపాయల భవనమును ధర్మమొసంగిన శ్రీ రాచుమల్లురంగనాయకులుగారికి సన్మానంజరిగింది

కీన్యా విప్లవకారులకు క్షమాదానం

నైరోబీ డిసెంబరు 13

కీన్యా ఎర్రతల్లోనూ అడవుల్లో నూవున్న మావ్ మావ్ విప్లవకారులు తమ రహస్య స్థావరాలనుండి బయటికివచ్చి ప్రభుత్వ క్షమాదానాన్ని పరిగ్రహిస్తారని, కీన్యా ప్రభుత్వ రక్షణ మంత్రిత్వశాఖ పార్లమెంటరీ కార్యదర్శి నే దిక్కుడ ప్రకటించాడు వీరు బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా కోరుతారు

రేపు సోమవారం నైరోబీకి ఉత్తరంగా 90 మైళ్ళ దూరంలోఉన్న నైరీదేశ్ ప్రభుత్వ అధికారులను కలుసుకొనడానికి విప్లవకారులు అంగీకరించారు

కీన్యా ప్రధానమంత్రి జోమో కెన్యాట్టా గత వారం ఈ విప్లవకారులకు క్షమాదానం ప్రకటించారు

గతంలో పట్టుబడి మరణశిక్ష విధించబడిన విప్లవకారుల నాయకుడు ఇటూల్‌కు గత సంవత్సరం జూన్‌లో శిక్షను రద్దుచేసి విడుదల చేశారు ఇదే ప్రస్తుతం విప్లవ కారులను రహస్యస్థావరాలను వదలి బయటకి రావలసిందిగా కోరారు

డాక్టరుగా నుండండి